RNI NO: APTEL/25/A0108

www.mahinewsindia.com

# మహి న్యూస్

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. | సంపుటి : 02 | సంచిక : 165, | ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, | పేజీలు : 8 | వెల రూ. 2 | బుధవారం -16 - సెప్టెంబర్ - 2026

published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana



## దేశం నుంచి ఆశించడమే కాదు.. సేవ చేయండి
## జెన్ జెడ్, జెన్ ఆల్ఫాకు నిర్మల సీతారామన్

దేశం కోసం ఏం చేయగలరో యువత ఆలోచించాలన్న నిర్మలా సీతారామన్

యువత నాయకత్వం చేపట్టి దేశానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్న కేంద్రమంత్రి

ప్రపంచ అనిశ్చితిలోనూ భారత్ 7.8 శాతం వృద్ధి సాధించిందని వ్యాఖ్య

తమిళనాడులో గ్లోబల్ కంపెనీలతో ఉపాధి అవకాశాలు పుష్కలమన్న మంత్రి

## ట్రంప్ కూడా మా కాంగ్రెస్ హామీలనే కాపీ కొడుతున్నారు: డీకే శివకుమార్



తమ ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు సక్సెస్ అయ్యాయన్న డీకే శివకుమార్

కర్ణాటక మోడల్ ను రాజస్థాన్, బీహార్ వంటి రాష్ట్రాలు అనుసరించాయన్న సీఎం

ఇప్పుడు ట్రంప్ కూడా తమ తరహా హామీలు



## నేడు నెల్లూరు జిల్లాకు మంత్రి లోకేశ్.. పలు కార్యక్రమాలకు శ్రీకారం

- నెల్లూరు నగరంలో ఆధునీకీకరించిన రెండు ప్రభుత్వ పాఠశాలల ప్రారంభోత్సవం
- కోవూరులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న లోకేశ్
- కోవూరు నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం

## ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చంద్రబాబు సీరియస్.. కఠిన చర్యలకు ఆదేశం



- ప్రభుత్వంపై బురద జల్లేందుకు అభ్యర్థులను రెచ్చగొడుతున్నాయని కోచింగ్ సెంటర్లపై ఆరోపణ
- రాజకీయ ప్రయోజనాల కోసమేనని ప్రభుత్వ నిర్ధారణ
- జీవో నెం.9 నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని వెల్లడి
- రాజకీయ కుట్రల్లో భాగస్వాములను చేస్తే సహించేది లేదని స్పష్టీకరణ

## ఏపీలో పురపాలక ఎన్నికల
# దిశగా ఈసీ అడుగులు

ఫారం-1 నోటీసుతో పాటు వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాలను ఈనెల 22న ప్రకటించాలి

- ★ 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాల తయారీ
- ★ రాష్ట్రంలోని 106 పురపాలక, నగర పంచాయతీల్లో డిలిమిటేషన్ పూర్తయిన 58 చోట్ల కూడా సెప్టెంబరు 3నే జాబితాలను వెల్లడించారు




అమరావతి: ఏపీలో పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా మరో 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. మిగతా 2 లో



## మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం

- గుండెపోటుతో ఆళ్ల నాని మృతి
- 1969లో ఏలూరులో జన్మించిన ఆళ్ల నాని
- గత ఏడాది వైసీపీని వీడి టీడీపీలో చేరిన నాని

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఏపీ మాజీ డిప్యూటీ సీఎం

## 'నెమ్మదిగా యూపీఐ లావాదేవీలపై
# ఛార్జీలకు తెరతీశారు'..

మోదీ సర్కార్‌పై రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలు

- రూ.2,000కు మించిన యూపీఐ లావాదేవీలపై ఛార్జీకి అవకాశం ఉందని రాహుల్ ఆరోపణ
- రూ.2,000 వరకు యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు ఉండవని కేంద్రం స్పష్టీకరణ
- అంతకుమించిన లావాదేవీల విషయంలో స్పష్టంగా చెప్పని కేంద్రం
- ఎండీఆర్ భారం చివరకు వినియోగదారులపైనే పడొచ్చన్న రాహుల్ గాంధీ



ఢిల్లీ: యూపీఐపై ఛార్జీల విధింపునకు కేంద్ర ప్రభుత్వం తలుపులు తెరిచిందంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మిగతా 2 లో

## రష్యాపై ఆంక్షల బిల్లులో భారత్ పేరు..
# ట్రంప్ సర్కార్‌కు ప్రతిపాదన

దేశాలపై టారిఫ్‌లతో విరుచుకుపడేందుకు అమెరికా సర్కార్ సిద్ధమవుతోంది

- 00 శాతం టారిఫ్‌లు ఎదుర్కొనే దేశాల జాబితాలో భారత్‌తో పాటు చైనా, టర్కియే, అజర్‌బైజాన్, హంగేరీ, స్లోవేకియా, యూఏఈ, సింగపూర్, కజకిస్థాన్, కిర్గిస్థాన్ పేర్లను చేర్చాలి
- రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై విస్తృత సుంకాలను విధించే అధికారాన్ని అధ్యక్షుడికి కల్పించే సెక్షన్ 113ని పూర్తిగా రద్దు చేయాలి



: రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై టారిఫ్‌లతో విరుచుకుపడేందుకు అమెరికా సర్కార్ సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించిన కీలక బిల్లును ఈ వారం ప్రతినిధుల మిగతా 2 లో

# ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలి

## 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు

- 30 వేల ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం
- తెలంగాణలోని విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దాం
- 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం
- డిసెంబర్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీ



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దామని కోరారు. భారత పర్యటనలో ఉన్న ఆగా ఖాన్ ఫౌండేషన్ ఛైర్మన్ హిజ్ హైనెస్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ గారు హైదరాబాద్ వచ్చిన సందర్భంగా మిగతా 2 లో



## లోతుకుంట భూ వివాదంపై సుప్రీం తీర్పు.. స్పందించిన హైడ్రా కమిషనర్

- కాలపరిమితి ముగియడంతో సాంకేతిక కారణాలతో సుప్రీంకోర్టు ఆ పటిషన్‌ను కొట్టివేసింది
- సుప్రీంకోర్టు ఆదేశాలతో అన్ని భాగస్వామ్య వర్గాలు, రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటాం
- జనరల్ ల్యాండ్ రిజిస్టర్ 243లో పేర్కొన్న 119 ఎకరాల భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలి
- సర్వే నంబర్ 1, 2 కు సంబంధించి ప్రైవేట్ భూమిపై ఉన్న కోర్టు ఉత్తర్వులకు జీఎల్ఆర్ నంబర్ 243, 255కు ఎలాంటి సంబంధం లేదు

## నా పీఆర్ఓ, పీఏపై 15 మంది గూండాలు దాడి చేశారు: కేటీఆర్



- సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ముసుగులు ధరించిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారన్న కేటీఆర్
- పీఎస్ బయట, లోపల ఉన్న సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని డిమాండ్
- రేవంత్ పాలనతో తెలంగాణ రౌడీ రాజ్యంలా మారిందని మండిపాటు

## ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చంద్రబాబు సీరియస్..
# కఠిన చర్యలకు ఆదేశం

అమరావతి: పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులను ఆందోళనలకు ఉసిగొల్పుతున్నారని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ మేరకు నిబంధనలను ఉల్లంఘించి వ్యవహరించే సంస్థలపై చట్టపరంగా ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాల యాజమాన్యాలు తమ స్వార్థ, రాజకీయ ప్రయోజనాల కోసం అభ్యర్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. పోటీ పరీక్షల కోసం తమ వద్ద శిక్షణ పొందుతున్న యువతను ఒత్తిడి తెచ్చి, వారిని రాజకీయ ప్రేరేపిత నిరసనలు, ధర్నాల్లో పాల్గొనేలా చేస్తున్నట్లు తెలిందని అధికారులు పేర్కొన్నారు. దురుద్దేశంతో అభ్యర్థులను ఈ ఆందోళనల వైపు మళ్లిస్తున్నారని ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవానికి, ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణ నిబంధనలు 2026, జీవో నెంబర్ 9 ప్రకారం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు నిర్దిష్ట మార్గదర్శకాలకు లోబడి పనిచేయాల్సి ఉంటుంది. అయితే, ఈ నిబంధనలను పక్కనపెట్టి కొన్ని సంస్థలు రాజకీయ కార్యకలాపాలు నడుపుతున్నాయని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, అభ్యర్థులను రాజకీయ కుట్రల్లోకి లాగాలని చూస్తే కఠిన పరిణామాలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఏ కోచింగ్ సెంటర్‌పైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంలో వెనుకాడేది లేదని స్పష్టం చేసింది.

## దేశం నుంచి ఆశించడమే కాదు.. సేవ చేయండి
### జెన్ జెడ్, జెన్ ఆల్ఫాకు నిర్మల సీతారామన్

ఢిల్లీ: దేశం నుండి మనం ఏం ఆశించాలనే దానికంటే, దేశానికి మనం ఏం చేయగలమనే అంశంపైనే యువత ప్రధానంగా దృష్టి సారించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పిలుపునిచ్చారు. యువత ఆకాంక్షలను వినడానికి దేశం సిద్ధంగా ఉందని, అయితే అదే సమయంలో వారు తమ పౌర బాధ్యతలను కూడా చిత్తశుద్ధితో నిర్వర్తించాలని ఆమె సూచించారు. మంగళవారం చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. "యువత నాయకత్వ బాధ్యతలు చేపట్టాలి. దేశ పతాకానికి ప్రథమ ప్రాధాన్యతనివ్వాలి. దేశం సురక్షితంగా, పటిష్ఠంగా ఉన్నప్పుడే మనకు నివసించడానికి ఒక ప్రశాంతమైన ఆవాసం ఉంటుంది. మన మాతృభూమిని ఎన్నటికీ వదులుకోకూడదు" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్యంలో నెలకొన్న అశాంతి వంటి ప్రపంచ పరిణామాలను ప్రస్తావిస్తూ, దేశ భద్రత, స్థిరత్వం యొక్క ఆవశ్యకతను ఆమె ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకుంటూ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని ఆమె కొనియాడారు. తమిళనాడు రాష్ట్రం పారిశ్రామిక, సాంకేతిక రంగాలలో హబ్‌గా విరాజిల్లుతోందని, ముఖ్యంగా శ్రీపెరంబుదూర్-ఒరగడమ్ కారిడార్ ఆటోమొబైల్, స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల అంతర్జాతీయ కేంద్రంగా నిలుస్తోందని తెలిపారు. కోయంబత్తూరు, మధురై వంటి నగరాల్లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని ఆమె వివరించారు. ఉద్యోగినులను ప్రోత్సహించేందుకు వీలుగా ప్రతి జిల్లాలో వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేసేందుకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులను కేటాయించినట్లు ఆమె గుర్తుచేశారు. ఈ సందర్భంగా 'తిరుక్కురళ్'లోని సూక్తులను ఉటంకిస్తూ, పట్టభద్రులు అహంకారాన్ని వీడి వినయంతో మెలగాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆమె హితవు పలికారు.

## ట్రంప్ కూడా మా కాంగ్రెస్ హామీలనే కాపీ కొడుతున్నారు

కర్ణాటక: కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ గ్యారెంటీ పథకాలు అంతర్జాతీయ స్థాయిలో ప్రజాదరణ పొందాయని, చివరికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కూడా తమ పథకాలనే కాపీ కొడుతున్నారని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడిన ఆయన, తమ ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు బ్లాక్‌బస్టర్ విజయం సాధించాయని అన్నారు. నవంబర్‌లో జరిగే అమెరికా మిడ్‌టర్మ్ ఎన్నికల్లో రిపబ్లికన్లు గెలిచి కాంగ్రెస్‌లోని ప్రతినిధుల సభ, సెనెట్‌లపై ఆధిపత్యం సాధిస్తే ప్రతి వయోజన అమెరికన్‌కు 5,000 డాలర్ల చొప్పున 'డివిడెండ్' ఇస్తామని ట్రంప్ ప్రకటించడాన్ని డీకే శివకుమార్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. గతంలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్ వంటి రాష్ట్రాలు తమ కర్ణాటక మోడల్‌ను అనుసరించాయని, ఇప్పుడు ప్రపంచంలోనే అగ్రరాజ్యమైన అమెరికా అధ్యక్షుడు కూడా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఇదే తరహా సంక్షేమ హామీలను ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ సిద్ధాంతాలకు, భారత రాజ్యాంగ విలువలకు దక్కిన అంతర్జాతీయ గుర్తింపు అని ఆయన అభివర్ణించారు.

## 'నెమ్మదిగా యూపీఐ లావాదేవీలపై ఛార్జీలకు తెరతీశారు'..
# మోదీ సర్కార్‌పై రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలు

ఢిల్లీ: యూపీఐపై ఛార్జీల విధింపునకు కేంద్ర ప్రభుత్వం తలుపులు తెరిచిందంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. రూ.2,000కు మించిన యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించే అవకాశం కల్పించారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీపై కూడా ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "యూపీఐపై ఛార్జీలు విధించేందుకు మోదీ ప్రభుత్వం నిశ్శబ్దంగా తలుపులు తెరిచింది. రూ.2,000కు మించిన యూపీఐ వ్యాపార లావాదేవీలపై ఇప్పుడు ఎండీఆర్ విధించవచ్చు" అని రాహుల్‌గాంధీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఇలాంటి లావాదేవీలు మొత్తం యూపీఐ లావాదేవీల్లో పరిమాణం పరంగా ఐదు శాతం మాత్రమే ఉన్నా.. మొత్తం లావాదేవీల విలువలో దాదాపు 65 శాతం వాటా కలిగి ఉన్నాయని ఆయన తెలిపారు.

రూ.2,000 వరకు మాత్రమే ఛార్జీలు ఉండవా?

బ్యాంకులు, పేమెంట్ వ్యవస్థల సంస్థలు రూ.2,000 వరకు యూపీఐ లావాదేవీలపై, రూపే డెబిట్ కార్డు చెల్లింపులపై ఛార్జీలు వసూలు చేయకూడదని కేంద్రం ఆదేశించింది. అయితే రూ.2,000కు మించిన లావాదేవీలపై వ్యాపారుల నుంచి ఛార్జీలు తీసుకోవచ్చా లేదా అన్న విషయాన్ని తాజా ఆదేశాల్లో స్పష్టంగా చెప్పలేదు. ఇప్పటివరకు లావాదేవీల మొత్తంతో సంబంధం లేకుండా యూపీఐపై ఎలాంటి ఛార్జీ లేదు. దీంతో కొత్త నిబంధనలపై రాజకీయ చర్చ మొదలైంది.

చివరకు భారం వినియోగదారులపైనేనా?

వ్యాపారులపై ఎండీఆర్ విధించినా ఆ భారాన్ని చివరకు వినియోగదారులే భరించాల్సి వస్తుందని రాహుల్‌గాంధీ అన్నారు. వ్యాపారులు ఆ అదనపు ఖర్చును వస్తువుల ధరల్లో కలిపే అవకాశం ఉందని పేర్కొన్నారు. అమెరికా చెల్లింపు సంస్థలు చాలాకాలంగా భారత్‌లో అమల్లో ఉన్న జీరో-ఎండీఆర్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాయని, ఇప్పుడు అదే దిశగా కేంద్రం అడుగులు వేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా కేంద్రంపై మండిపడ్డారు. ద్రవ్యోల్బణంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కల్పించాల్సిన ప్రభుత్వం.. వారి జేబులపై మరో భారం మోపే మార్గాన్ని వెతుకుతోందని విమర్శించారు.

ఎందుకు ఎండీఆర్?

యూపీఐ లావాదేవీలు భారీగా పెరగడంతో సైబర్ భద్రత, మోసాల నివారణ, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం పెద్ద మొత్తంలో ఖర్చు అవుతోందని కేంద్రం చెబుతోంది. ఈ వ్యవస్థను దీర్ఘకాలంలో స్వయం సమృద్ధిగా కొనసాగించేందుకు ఛార్జీల విధింపు అవసరమని పేర్కొంది. మరిన్ని సంస్థలు ఈ రంగంలోకి వచ్చి పోటీ పెంచాలన్నా స్థిరమైన ఆదాయ నమూనా అవసరమని కేంద్రం తెలిపింది. సబ్సిడీలపైనే ఆధారపడటం ద్వారా యూపీఐ తదుపరి దశ వృద్ధిని కొనసాగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఎండీఆర్ రేట్లను నిర్ణయించే బాధ్యతను ఎన్‌పీసీఐ ఆధ్వర్యంలోని యూపీఐ, సర్వీసెస్ స్టీరింగ్ కమిటీకి అప్పగించే అవకాశం ఉంది. దీంతో భవిష్యత్తులో రూ.2,000కు మించిన యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు వస్తాయా? అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది.

## మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఏపీ మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. విశాఖలోని తన నివాసంలో ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేలోపే ప్రాణాలు విడిచారు. ఆయన ఆకస్మిక మృతి వార్త ఏలూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాలను, పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆళ్ల నాని వయసు 56 సంవత్సరాలు. 1969లో ఏలూరులోని శనివారపుపేటలో జన్మించారు. ఏలూరు సి.ఆర్.రెడ్డి కాలేజీలో ఇంటర్మీడియట్, ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో బీకామ్ పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన ఆళ్ల నాని, 2004లో తొలిసారిగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత 2009లో కూడా కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2013లో కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పి వైసీపీలో చేరారు. 2017లో వైసీపీ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2019లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం డిప్యూటీ సీఎంగా.. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు. గత ఎన్నికల తర్వాత వైసీపీని వీడిన ఆయన 2025 ఏప్రిల్ లో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆళ్ల నాని మృతి పట్ల ఏపీకి చెందిన రాజకీయ నేతలు సంతాపం ప్రకటిస్తున్నారు. ఏలూరులో ఆయన భౌతికకాయాన్ని దర్శించుకునేందుకు అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

## నేడు నెల్లూరు జిల్లాకు మంత్రి లోకేశ్..
# పలు కార్యక్రమాలకు శ్రీకారం

అమరావతి: రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ రేపు (సెప్టెంబర్ 16) నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఒకే రోజు రెండు నియోజకవర్గాల్లో ఆయన పలు అభివృద్ధి, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇందుకు సంబంధించిన అధికారిక షెడ్యూల్ వివరాలు విడుదలయ్యాయి. పర్యటనలో భాగంగా తొలుత ఉదయం నెల్లూరు సిటీ నియోజకవర్గానికి చేరుకుంటారు. ఉదయం 10 గంటలకు స్టోన్ హౌస్ పేటలోని ఆర్ఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాల ఆధునీకరణ పనులను, 11:10 గంటలకు మూలపేటలోని డీఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముచ్చటించే అవకాశం ఉంది. మధ్యాహ్నం కోవూరు నియోజకవర్గంలో పర్యటన కొనసాగుతుంది. 12:15 గంటలకు కోవూరు పట్టణంలోని నెల్లూరు బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చెన్నై-విజయవాడ హైవే వద్ద ఏర్పాటు చేసిన వేదికపై కోవూరు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నాయకులతో జరిగే సమన్వయ సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేస్తారు. ఈ పర్యటనకు సంబంధించి స్థానిక టీడీపీ నేతలు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలి



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దామని కోరారు. భారత పర్యటనలో ఉన్న ఆగా ఖాన్ ఫౌండేషన్ చైర్మన్ హిజ్ హైనెస్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ గారు హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి వారితో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి గారు గుర్తుచేశారు. ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని పేర్కొంటూ, హైదరాబాద్‌తో ఆగా ఖాన్ గారి కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తెలంగాణ వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఫౌండేషన్ సహకారంతో ఇటీవల శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించడం, అలాగే నగరంలోని కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించిన విషయాన్ని ముఖ్యమంత్రి గారు గుర్తుచేశారు. హైదరాబాద్ నగర పునర్నిర్మాణంలో భాగంగా మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై సిద్ధం చేసిన ప్రణాళికలను ముఖ్యమంత్రి గారు వివరించారు. మూసీ నది వెంట నైట్ ఎకానమీ కార్యకలాపాల దిశగా తీర్చిదిద్దుతున్న విషయాలను తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న చారిత్రక సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో సహకరించాలని కోరారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, ప్రస్తుత ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్టు వివరించారు. డిసెంబర్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ గారిని ముఖ్యమంత్రి గారు ఆహ్వానించారు. సమ్మిట్‌కు 100కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంపై ప్రిన్స్ ఆగా ఖాన్-ఎ గారు ఆసక్తిని కనబరిచి దాని ప్రాధాన్యతను అడిగి తెలుసుకున్నారు. 30 వేల ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, అంతర్జాతీయ విమానాశ్రయానికి 20 నిమిషాల దూరంలో నిర్మించే ఫ్యూచర్ సిటీ పూర్తిగా నెట్-జీరో సిటీగా ఉండబోతోందని ముఖ్యమంత్రి గారు తెలిపారు. సింగపూర్‌కు చెందిన కంపెనీ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోందని, ఇందులో దాదాపు 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ వంటి సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించాయని గుర్తుచేస్తూ 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు. ఇటీవల బ్రిటన్, అమెరికా పర్యటనల్లో వివిధ ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల గురించి సీఎం సలహాదారు కె. రామకృష్ణా రావు గారు సమావేశంలో ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ గారికి వివరించారు. హార్వర్డ్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో పాటు ఇతర యూనివర్సిటీలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు ప్రారంభించడానికి అంగీకరించాయని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో ఆగా ఖాన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా గారు కోరారు. పర్యాటక రంగంలో అగా ఖాన్ ఫౌండేషన్ పాత్రను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణీ ప్రసాద్ గారు గుర్తుచేస్తూ భవిష్యత్తులో మరింత సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారితో పాటు ఉన్నతాధికారులు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నా పీఆర్ఓ, పీఏపై 15 మంది గూండాలు దాడి చేశారు

హైదరాబాద్: హైదరాబాద్ లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తన పీఆర్ఓ మహేశ్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిపై దాడి చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. యూనిఫాంలో ఉన్న పోలీసు అధికారుల సమక్షంలోనే ముసుగులు ధరించిన 15 మంది గుండాలు లోపలికి చొరబడి పక్కా ప్రణాళికతో ఈ దాడికి పాల్పడ్డారని... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యానికి ఇది నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రౌడీ రాజ్యంలా మారిందని, అణచివేతకు తలొగ్గని ప్రతీ పౌరుడికీ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీ గేటు ఘటనకు సంబంధించి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నప్పటికీ, రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే విచారణ పేరుతో ఉదయాన్నే స్టేషన్‌కు పిలిపించి చీకటి పడే వరకు కాలయాపన చేసి ఈ కుట్రకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ గుండాలు ఈ దాడికి పాల్పడ్డారా? లేక పోలీసులే మఫ్టీలో ముసుగులు వేసుకుని వచ్చారా? అనే దానిపై నిజాలు బయటకు రావాలంటే తక్షణమే సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్టేషన్ లోపల, బయట ఉన్న సీసీటీవీ ఫుటేజీని వెంటనే భద్రపరచాలని, గాయపడిన తన సిబ్బందికి రక్షణ కల్పించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని 'ఎక్స్' వేదికగా ట్యాగ్ చేస్తూ 'వెల్‌డన్ కాంగ్రెస్' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## ఏపీలో పురపాలక ఎన్నికల దిశగా ఈసీ అడుగులు

అమరావతి: ఏపీలో పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా మరో 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు రెండు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఫారం-1 నోటీసుతో పాటు వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాలను ఈనెల 22న ప్రకటించాలని పేర్కొన్నారు. 2026 జనవరి 1వ తేదీని అర్హత తేదీగా పరిగణించి, తాజా అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా రూపకల్పన చేయాలని సూచించారు. మొత్తం 17 నగర పాలక సంస్థలకు గాను విజయనగరం కార్పొరేషన్‌లో వార్డుల పునర్విభజన ప్రక్రియ ముందుగా పూర్తి కావడంతో అక్కడ సెప్టెంబరు 3 నాటికే ఓటర్ల జాబితా ప్రచురణ పూర్తయింది. అలాగే, రాష్ట్రంలోని 106 పురపాలక, నగర పంచాయతీల్లో డిలిమిటేషన్ పూర్తయిన 58 చోట్ల కూడా సెప్టెంబరు 3నే జాబితాలను వెల్లడించారు. మిగిలిన 12 నగర పాలక సంస్థలు, 29 పురపాలక, నగర పంచాయతీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ సెప్టెంబరు 14 నుంచి 17 మధ్య పూర్తి కానున్నందున.. ఆయా చోట్ల ఓటర్ల జాబితా ప్రచురణకు కొత్త తేదీని ఖరారు చేయాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సెప్టెంబరు 13న ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని పరిశీలించిన ఎస్ఈసీ.. సెప్టెంబరు 22ను ప్రచురణ తేదీగా ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజా ఓటర్ల జాబితాల ప్రచురణతో ఆయా పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ సిద్ధం అవుతోంది. మేయర్లు, పురపాలక ఛైర్మన్లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు చేయడానికి ప్రభుత్వానికి మరింత మార్గం సుగమం కానుంది. సంబంధిత కార్పొరేషన్ కమిషనర్లు , మున్సిపల్ కమిషనర్లు ఈ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## రష్యాపై ఆంక్షల బిల్లులో భారత్ పేరు..
# ట్రంప్ సర్కార్‌కు ప్రతిపాదన

ఢిల్లీ: రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై టారిఫ్‌లతో విరుచుకుపడేందుకు అమెరికా సర్కార్ సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించిన కీలక బిల్లును ఈ వారం ప్రతినిధుల సభ ముందుకు తీసుకురానుంది. అయితే, ఈ బిల్లు లో భారత్ పేరును ప్రత్యక్షంగా చేర్చాలని డెమొక్రాటిక్ పార్టీ చట్టసభ్యులు ప్రతిపాదించారు. దివంగత సెనెటర్ లిండ్సే గ్రాహమ్ పేరు మీదుగా తీసుకొచ్చిన ఈ శాంక్షనింగ్ రష్యా, ఇరాన్ యాక్ట్ 2026ను అమెరికా సెనెట్ ఇప్పటికే 86-11తో ఆమోదించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ బిల్లులో రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాల పేర్లను నేరుగా ప్రస్తావించలేదు. కేవలం చమురు, గ్యాస్‌ను దిగుమతి చేసుకునే ఐదు అతిపెద్ద దేశాలంటూ పేర్కొన్నారు. దీన్ని సవరించాలని తాజాగా చట్టసభ్యులు ప్రతిపాదించారు. 100 శాతం టారిఫ్‌లు ఎదుర్కొనే దేశాల జాబితాలో భారత్‌తో పాటు చైనా, తుర్కియే, అజర్‌బైజాన్, హంగేరీ, స్లోవేకియా, యూఏఈ, సింగపూర్, కజకిస్థాన్, కిర్గిస్థాన్ పేర్లను చేర్చాలని డెమొక్రాటిక్ పార్టీ రిప్రజెంటేటివ్ స్టేనీ హోయర్ ప్రతిపాదించారు. కాగా.. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై విస్తృత సుంకాలను విధించే అధికారాన్ని అధ్యక్షుడికి కల్పించే సెక్షన్ 113ని పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ మరో డెమొక్రటిక్ నేత ప్రతిపాదించడం గమనార్హం. ప్రతినిధుల సభలో ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత అధ్యక్షుడి సంతకంతో ఇది చట్టరూపం దాల్చనుంది. నవంబరులో జరిగే మధ్యంతర ఎన్నికలకు ముందే ఈ బిల్లును ఆమోదింపచేసుకోవాలని ట్రంప్ సర్కారు భావిస్తోంది. ఉక్రెయిన్‌తో జరుగుతోన్న యుద్ధాన్ని ముగించేలా రష్యాపై ఒత్తిడి పెంచేందుకు అగ్రరాజ్యం ఈ బిల్లును తీసుకొచ్చింది. అప్పట్లో దీనిని ట్రంప్ ఆర్థిక బంకర్ బస్టర్‌గా అభివర్ణించారు. రష్యా అధికారులు, ఆర్థిక సంస్థలు, ఇంధన ప్రాజెక్టుల లక్ష్యంగా ఈ బిల్లును రూపొందించారు. మాస్కో నుంచి చమురు దిగుమతులు చేసుకునే దేశాలపై అధ్యక్షుడు అసాధారణ స్థాయిలో సుంకాలు విధించే అధికారం ఈ బిల్లుతో లభిస్తుంది.

## లోతుకుంట భూ వివాదంపై సుప్రీం తీర్పు..
# స్పందించిన హైడ్రా కమిషనర్



హైదరాబాద్: లోతుకుంటలో 40 ఎకరాల భూ వివాదంలో రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. కాలపరిమితి ముగియడంతో సాంకేతిక కారణాలతో సుప్రీంకోర్టు ఆ పటిషన్‌ను కొట్టివేసిందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో అన్ని భాగస్వామ్య వర్గాలు, రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని రంగనాథ్ తెలిపారు. జనరల్ ల్యాండ్ రిజిస్టర్ 243లో పేర్కొన్న 119 ఎకరాల భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని, సర్వే ద్వారా లోతుకుంట భూమి హద్దులు, వాస్తవ పరిస్థితులు స్పష్టంగా బయటపడతాయన్నారు. లోతుకుంటలోని సర్వే నంబరు 1, 2లోని శాంతా శ్రీరాం బిల్డర్స్ లేఔట్‌కు ప్రస్తుతం హైడ్రా కాపాడిన ప్రభుత్వ భూమికి మధ్య దూరం దాదాపు 3 కిలోమీటర్ల వరకూ ఉందని హైడ్రా హైకోర్టుకు విన్నవించింది. సర్వే నంబర్ 1, 2 కు సంబంధించి ప్రైవేట్ భూమిపై ఉన్న కోర్టు ఉత్తర్వులకు జీఎల్ఆర్ నంబర్ 243, 255కు ఎలాంటి సంబంధం లేదని హైడ్రా వాదించింది. ఈ వివాదంపై ఇటు ప్రభుత్వం, అటు నిర్మాణ సంస్థ ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించడంతో విచారణ జరిపిన సుప్రీంకోర్టు... సాంకేతిక కారణాలతో ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేసింది.

## షేక్ హసీనా తిరుగు ప్రయాణం ముంగిట షాక్
# ఏడుగురు అవామీ లీగ్ నేతలకు ఉరిశిక్ష

ఢిల్లీ: బంగ్లాదేశ్ రాజకీయంలో మరోసారి సంచలనాత్మక పరిణామాలు చోటుచేసుకున్నాయి. దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా వచ్చే డిసెంబర్‌లో భారత్ నుంచి తిరిగి బంగ్లాదేశ్‌కు వెళ్లనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో, అవామీ లీగ్ పక్షానికి అక్కడి అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ భారీ షాక్ ఇచ్చింది. 2024లో చోటుచేసుకున్న విద్యార్థుల పోరాటం, ఉద్యమ అణచివేత కేసులో మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై అవామీ లీగ్ జనరల్ సెక్రటరీ ఒబైదుల్ ఖాదర్‌తో సహా ఏడుగురు సీనియర్ నాయకులకు మరణశిక్ష ఖరారు చేస్తూ జస్టిస్ నజ్రుల్ ఇస్లామ్ చౌదరి నేతృత్వంలోని ట్రైబ్యునల్ మంగళవారం చారిత్రాత్మక తీర్పు వెలువరించింది.

ఉరిశిక్ష పడిన నేతలు:

ఒబైదుల్ ఖాదర్: ఆవామీ లీగ్ జనరల్ సెక్రటరీ ఒ మాజీ మంత్రి
బహావుద్దీన్ నసీమ్: జాయింట్ జనరల్ సెక్రటరీ
మహ్మద్ అలీ అరాఫత్: మాజీ సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి
షేఖ్ ఫజల్ షమ్స్ పరాష్, మైనుల్ హుస్సేన్ ఖాన్ నిఖిల్: జుబో లీగ్ నేతలు
సద్దాం హుస్సేన్: ఛాత్ర లీగ్ అధ్యక్షుడు
షేక్ వలీ ఆసిఫ్: ఛాత్ర లీగ్ జనరల్ సెక్రటరీ

2024 జూలై-ఆగస్టు నెలల్లో దేశంలో హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన విద్యార్థుల ఉద్యమంపై విచక్షణారహితంగా దాడులు చేయించడం, హత్యలకు పురికొల్పడం, ప్రేరేపించడం వంటి తీవ్రమైన ఆరోపణలు రుజువు కావడంతో ఈ శిక్షలు విధించారు. గతంలోనే మాజీ ప్రధాని షేఖ్ హసీనాపై కూడా ఇదే ట్రైబ్యునల్ మరణశిక్షను విధించిన సంగతి తెలిసిందే. తాను డిసెంబర్ నాటికైనా బంగ్లాదేశ్ చేరుకుని న్యాయస్థానాన్ని ఎదుర్కొంటానని హసీనా ప్రకటన చేసిన కొన్ని నెలల్లోనే, ఆమె ప్రధాన అనుచర బృందానికి విధించిన ఈ తీవ్రమైన తీర్పు అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## యూపీఐపై ఛార్జీలు విధిస్తే భారత్‌లో
## మళ్లీ క్యాష్ వినియోగం పెరుగుతుంది: అష్నీర్ గ్రోవర్

ఢిల్లీ: యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు విధించే ఆలోచనపై 'భారత్‌పే' సహ వ్యవస్థాపకుడు అష్నీర్ గ్రోవర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. యూపీఐ సేవలకు రుసుము వసూలు చేస్తే అది పరోక్షంగా పన్ను విధించినట్లేనని వ్యాఖ్యానించారు. ఇప్పటికే విజయవంతంగా పనిచేస్తున్న వ్యవస్థలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు వస్తే ప్రజలు, వ్యాపారులు మళ్లీ నగదు వైపు మళ్లే అవకాశం ఉందని గ్రోవర్ హెచ్చరించారు. దీనివల్ల బ్యాంకులు, వ్యాపార సంస్థలకు నగదు నిర్వహణ ఖర్చులు పెరుగుతాయని చెప్పారు. చివరికి భారత్ మళ్లీ నగదు ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మారే పరిస్థితి రావచ్చన్నారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. రూ.2,000 వరకు యూపీఐ లావాదేవీలపై బ్యాంకులు, చెల్లింపు సంస్థలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి ఛార్జీలు విధించకూడదు. రూపే డెబిట్ కార్డు చెల్లింపులకూ ఇదే నిబంధన వర్తిస్తుంది. అయితే రూ.2,000 దాటిన యూపీఐ లావాదేవీలపై, ముఖ్యంగా వ్యాపారుల చెల్లింపుల విషయంలో ఛార్జీలు విధించే అవకాశం ఉందా అన్నది నోటిఫికేషన్‌లో స్పష్టంగా లేదు. ప్రస్తుతం లావాదేవీ విలువతో సంబంధం లేకుండా యూపీఐపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) లేదు. అయితే రూ.2,000 పరిమితి ఎందుకు పెట్టారన్నదే తన ప్రశ్న అని గ్రోవర్ అన్నారు. రూ.2,000 కంటే ఎక్కువ లావాదేవీలు మొత్తం లావాదేవీల్లో పరిమాణం పరంగా కేవలం 4 శాతమే అయినా.. మొత్తం విలువలో వాటి వాటా 66 శాతంగా ఉందని పేర్కొన్నారు. పెద్ద మొత్తాల యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్ విధిస్తే ఆ భారాన్ని వ్యాపారులు వినియోగదారులపై మోపే అవకాశం ఉందని గ్రోవర్ చెప్పారు. లేదంటే ఒకేసారి రూ.12,000 చెల్లించాల్సిన చోట రూ.2,000 చొప్పున పలుమార్లు చెల్లించే పరిస్థితి రావచ్చన్నారు. అదే సమయంలో దుకాణదారులు రూ.2,000 కంటే ఎక్కువ యూపీఐ చెల్లింపులను స్వీకరించకుండా నగదు అడిగే అవకాశం ఉందని చెప్పారు. అప్పుడు నగదు అవసరం పెరుగుతుంది. మరిన్ని ఏటీఎంలు, నగదు నిర్వహణ కేంద్రాలు అవసరమవుతాయని తెలిపారు. యూపీఐపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ వల్ల అసలు ఎవరికి నష్టం జరుగుతోందో చెప్పాలని గ్రోవర్ ప్రశ్నించారు. రిజర్వ్ బ్యాంక్ నుంచి ప్రభుత్వానికి రూ.2.87 లక్షల కోట్ల మిగులు బదిలీ జరిగిందని, లిస్టెడ్ బ్యాంకుల మొత్తం లాభాలు రూ.4.11 లక్షల కోట్లుగా ఉన్నాయని గుర్తుచేశారు. ఎన్‌పీసీఐ ప్రీ-ట్యాక్స్ మిగులు కూడా రూ.1,888 కోట్లుగా ఉందని పేర్కొన్నారు.

## ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు.
# కాంగ్రెస్ ఓటమి ఖాయం: కవిత

హైదరాబాద్: ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పెట్టుకున్న ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. వారిని చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా చూస్తామని కవిత చెప్పారు. ఉద్యోగులను గౌరవించేలా, వారు సంతోషంగా పనిచేసేలా తమ ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయులు ఉద్యోగం కన్నా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చి పోరాడారని కవిత గుర్తు చేశారు. రాష్ట్రంలో 630 మండలాలకు కేవలం ఎనిమిది మంది పర్మినెంట్ మండల విద్యాధికారులు (ఎంఈవోలు) ఉండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత, నాణ్యమైన విద్య అందాలంటే బలమైన యంత్రాంగం అవసరమని అన్నారు. విద్యార్థుల వివరాలు, రిపోర్టుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్న పాఠశాలల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. ఉద్యోగుల సహకారం లేకుండా ప్రభుత్వం ఏ కార్యక్రమాన్నీ సమర్థంగా అమలు చేయలేదని కవిత అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కూడా ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు. మైకుల ముందు ఎన్ని గొప్పలు చెప్పినా పెన్షన్లు, యూరియా, రైతులకు విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల ముందు పీఆర్సీ, డీఏలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు వాటిపై స్పందించలేదని అన్నారు.

## ఏపీలో నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..
# 892 పోస్టులకు ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లు

అమరావతి: ఏపీలో నిరుద్యోగులకు గుడ్‌న్యూస్. వివిధ శాఖల్లో మొత్తం 892 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ చేసింది. వీటిలో 163 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ కూడా ఉంది. ఈ మేరకు వివరాలను ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. గ్రూప్-1 పోస్టులకు అక్టోబర్ 6 నుంచి 27 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. దీని ద్వారా భర్తీ చేయనున్న వాటిలో డిప్యూటీ కలెక్టర్లు 11, ట్యాక్స్ సర్వీసెస్ అసిస్టెంట్ కమిషనర్లు 14, డీఎస్పీ సివిల్ 36, డీఎస్పీ కమ్యూనికేషన్స్ 3, డీఈవోలు 14, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు 1, ఆర్టీవోలు 3, డిప్యూటీ రిజిస్టర్ కోఆపరేటివ్ సర్వీసెస్ 15, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-2 పోస్టులు 12, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ 2, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ 3, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ 14, డివిజినల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ 35 పోస్టులు ఉన్నాయి. మిగిలిన 729 పోస్టుల భర్తీకి అర్హత, నియామక పరీక్షల వివరాలు, ఇతర అంశాలను ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. వీటి కోసం అక్టోబర్ 16 నుంచి నవంబర్ 5 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు.

# జిల్లా ప్రజాప్రతినిధులకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆత్మీయ విందు

## జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సమన్వయం ఎంతో కీలకం



అనంతపురం మహి న్యూస్ । సెప్టెంబర్ 15: అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ మంగళవారం జిల్లా ప్రజాప్రతినిధులకు ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలు, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలపై ప్రజాప్రతినిధులతో ఆత్మీయంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఆర్టీసీ ప్రాంతీయ అధ్యక్షుడు పూల నాగరాజు, స్థానిక సంస్థల ఎన్నికల అనంతపురం జిల్లా ఇన్‌చార్జి యేసు ప్రతాప్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల





నేపథ్యంలో ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంపై ఈ సందర్భంగా చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. జిల్లా ప్రజాప్రతినిధుల మధ్య ఆత్మీయత, పరస్పర సహకారం, సమన్వయాన్ని మరింత బలోపేతం చేసేలా ఆత్మీయ విందు కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు.

# రూ.107.71 కోట్ల ప్రాజెక్టులకు భూమిపూజ

## అనంతపురం నగర తాగునీరు, మురుగునీటి వ్యవస్థల అభివృద్ధికి శ్రీకారం



అనంతపురం మహి న్యూస్ । సెప్టెంబర్ 15: అనంతపురం నగరంలోని పాతూరులో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో అమృత్ 2.0 పథకం కింద రూ.107.71 కోట్లతో చేపట్టనున్న తాగునీటి మెరుగుదల, మురుగునీటి నిర్వహణ వ్యవస్థల పనులకు భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి టీజీ భరత్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, ఆర్టీసీ ప్రాంతీయ అధ్యక్షుడు పూల నాగరాజు, సంయుక్త కలెక్టర్ సి. విష్ణు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల నియంత్రణ... కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీస్

## అన్‌రిజిస్టర్డ్ సంస్థలతో ముప్పు!

## కేంద్రాన్ని ఆశ్రయించినా ఫలితం లేకపోయింది

## పిటిషనర్ వాదన



న్యూఢిల్లీ: పద్నాలుగేళ్ల లోపు పిల్లలకు మతపరమైన, సాధారణ విద్యనందించే సంస్థల నియంత్రణ విషయంలో ఆదేశాలు పాటించకపోవడంపై సుప్రీంకోర్టు మంగళవారం కేంద్ర విద్యాశాఖ కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. నాలుగువారాల్లోగా సమాధానమివ్వాలని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ శీల్‌నాగూలతో కూడిన బెంచ్ స్పష్టం చేసింది. విద్యాశాఖ కార్యదర్శి టి.కె.అనిల్‌కుమార్ తానిచ్చిన విజ్ఞప్తిపై ఎలాంటి చర్య తీసుకోకపోవడాన్ని అశ్వినికుమార్ ఉపాధ్యాయ్ అనే న్యాయవాది సవాలు చేయడంపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. కేంద్ర ప్రభుత్వానికి తన విజ్ఞప్తిని సమర్పించాలని సుప్రీంకోర్టు మే 11వ తేదీ ఉపాధ్యాయ్‌కు సూచించిన విషయం ఇక్కడ ప్రస్తావనార్హం. న్యాయవాది అశ్వినీ దూబే ద్వారా దాఖలైన ఈ పిటిషన్‌లో "14 ఏళ్ల లోపు పిల్లలకు మత సామరస్య, మతపరమైన సూచనలిచ్చే ప్రతి విద్యాసంస్థ రిజిస్టర్ అయ్యేలా, గుర్తింపు కలిగి ఉండేలా, పర్యవేక్షణ, నిఘాలకు అనుకూలంగా ఉండేలా కేంద్రం తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలి" అని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. రాజ్యాంగంలోని ఆర్టిక్ 21ఏ, ఆర్టిక్ 39(ఎఫ్), 45, 51--ఏ(కే)ల స్ఫూర్తితో ఈ చర్యలు తీసుకోవాలని కోరింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 30 మైనార్టీలకు ఎలాంటి ప్రత్యేక, అదనపు హక్కులు కల్పించవని, ఆర్టికల్ 19(1)(జీ) కింద ఉద్యోగం, వృత్తి, వ్యాపారం, వాణిజ్యాల్లో స్వేచ్ఛ మాత్రమే లభిస్తుందని పిటిషనర్ వాదించారు. "ఆర్టికల్ 30 అనేది ఆర్టికల్ 19 (1)(జీ) పునరుద్ఘాటన అని ప్రకటించాలని, దానిద్వారా ప్రత్యేక, అదనపు హక్కులు, ప్రయోజనాలు, ప్రత్యేతలు లభించవని ఆదేశించేలా చేయాలి" అని కోరింది. "పిల్లలు ఈ దేశానికి వెన్నెముక అని పిటిషనర్ గుర్తిస్తున్నారు. వారి లేత వయసు కారణంగా తొందరగా ప్రభావితమయ్యే అవకాశమూ ఉంది కాబట్టి ప్రభుత్వానికి వారిపట్ల ఎక్కువ బాధ్యత ఉంటుంది. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశం. రిజిస్టర్ కాని విద్యా సంస్థలు దేశ భవిష్యత్తు అయిన పిల్లల మెదళ్లను తప్పుదోవ పట్టించేందుకు, నియంత్రించేందుకు అవకాశాలు ఉంటాయి" అని స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్ సరిహద్దు జిల్లాల్లో తాను విస్తృతంగా పర్యటించానని, అక్కడ రిజిస్టర్ కానీ, గుర్తింపులేని సంస్థలు అనేకం నడుస్తున్నాయని ఉపాధ్యాయ్ తన పిటిషన్‌లో తెలిపారు. ఎలాంటి పర్యవేక్షణ, నియంత్రణల్లేకుండా ఈ సంస్థలు లాభాలు దండుకుంటున్నాయని ఆరోపించారు. ఈ పిటిషన్‌పై స్పందించిన సుప్రీంకోర్టు మే నెల 11న కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని పిటిషనర్‌ను ఆదేశించింది. అయితే కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి ఈ అంశంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ ఉపాధ్యాయ్ మళ్లీ ఆశ్రయించడంతో అత్యున్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వ కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది.

# నగరంలో రూ.107.71 కోట్ల కీలక ప్రాజెక్టులకు శ్రీకారం

## అమృత్ 2.0 కింద తాగునీరు, మురుగునీటి వ్యవస్థల అభివృద్ధికి భూమిపూజ



అనంతపురం మహి న్యూస్ । సెప్టెంబర్ 15: అనంతపురం నగర అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. అమృత్ 2.0 పథకం కింద రూ.107.71 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రెండు భారీ ప్రాజెక్టులకు మంగళవారం భూమిపూజ నిర్వహించారు. నగరంలోని పాతూరులో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆర్టీసీ ప్రాంతీయ అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, సంయుక్త కలెక్టర్ సి. విష్ణు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఇంటికీ తాగునీరు

రూ.37.39 కోట్లతో చేపట్టనున్న తాగునీటి సరఫరా మెరుగుదల పథకంలో భాగంగా నగరంలోని నీటి సరఫరా అంతరాలను తొలగించి ప్రతి ఇంటికీ తాగునీరు అందించేలా చర్యలు చేపట్టనున్నారు. 5.47 కిలోమీటర్ల పొడవున ప్రధాన నీటి పైపులైను, 12.27 కిలోమీటర్ల పొడవున కొత్త పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా మారుతీనగర్, సంగమేశ్‌నగర్, ఆదర్శనగర్, గాంధీపార్క్, జనశక్తినగర్ తదితర ప్రాంతాల్లో ఆరు కొత్త ఎత్తైన నీటి నిల్వ ట్యాంకులను నిర్మించనున్నారు. వీటి ద్వారా అదనంగా 5,200 కిలోలీటర్ల నీటి నిల్వ సామర్థ్యం అందుబాటులోకి రానుంది.

### మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

నగర పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు రూ.70.32 కోట్లతో మురుగునీరు, మురుగుబురద నిర్వహణ పథకానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రోజుకు 25 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించనున్నారు. మురుగునీటి తరలింపునకు 5.47 కిలోమీటర్ల పొడవున ప్రధాన మురుగునీటి కాలువను నిర్మించడంతో పాటు కేంద్రం నిరంతర నిర్వహణకు 250 కేవీఏ విద్యుత్ పరివర్తకాన్ని ఏర్పాటు చేయనున్నారు.

### నగరానికి నీటి సమస్య లేకుండా చర్యలు: మంత్రి టీజీ భరత్

మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ అమృత్ 2.0 ద్వారా నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవతో ఈ ప్రాజెక్టులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. 25 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల నగర పారిశుద్ధ్యం మరింత మెరుగుపడుతుందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు మరింత పెరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

### భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి: ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో తాగునీరు, మురుగునీటి సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. అమృత్ 2.0 పథకం ద్వారా రూ.107 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గత రెండేళ్లలో అనంతపురం నగరంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేశామని చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చూపుతూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.

### ఆరు నెలల్లో పనులు పూర్తి చేస్తాం: ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం నగరాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృషి చేస్తున్నారని తెలిపారు. నగరంలో సుమారు 80 వేల ఇళ్లు ఉండగా ఇప్పటికే 40 వేల ఇళ్లకు ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామని, మిగిలిన ఇళ్లకు కూడా నీరు అందించేందుకు ఈ పథకాన్ని చేపట్టినట్లు చెప్పారు. మురుగునీటిని శుద్ధి చేసి పునర్వినియోగించే విధంగా మరో ప్రాజెక్టు చేపడుతున్నామని తెలిపారు. రూ.107.71 కోట్లతో చేపడుతున్న ఈ రెండు ప్రాజెక్టుల పనులను ఆరు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

### అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే సమన్వయంతో పనిచేయాలి: పూల నాగరాజు

ఆర్టీసీ ప్రాంతీయ అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.

### అనంతరం ఇన్‌చార్జి మంత్రి టీజీ భరత్‌ను నాయకులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్‌రావు, ప్రజారోగ్య శాఖ పర్యవేక్షణ ఇంజినీర్ రామ్మోహన్‌రెడ్డి, ఇతర శాఖల అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, జిందాల్ సంస్థ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట.. కఠిన చర్యలకు ఆదేశం

## వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో మంచానికే పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దకే 100 శాతం సరుకుల పంపిణీ

## రేషన్ దుకాణాల్లో అక్రమాలకు పాల్పడితే 6-ఏ కేసులు.. అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా



అనంతపురం మహి న్యూస్ తేదీ: 15-09-2026: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించే రేషన్ బియ్యం పంపిణీలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు చేపట్టాలని అనంతపురం జిల్లా సంయుక్త కలెక్టర్ విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురంలో నిర్వహించిన సమన్వయ, సంయుక్త కార్యాచరణ దళ సమావేశంలో పౌర సరఫరాల శాఖకు సంబంధించిన పలు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

### వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్

65 సంవత్సరాలు పైబడిన బియ్యం కార్డుదారులు, దివ్యాంగులు, అనారోగ్య కారణాలతో మంచానికే పరిమితమైన కార్డుదారులకు కేటాయించిన రేషన్ సరుకులను 100 శాతం వారి ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని సంయుక్త కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మండలాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఆధార్ అనుసంధాన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రతి రేషన్ దుకాణం వద్ద సంకేత గుర్తు ఉన్న పలకలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ నెల నుంచి కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బియ్యం పంపిణీ వివరాలను సంకేత గుర్తు పరిశీలన ద్వారా అంతర్జాలంలో నమోదు చేసే విధానం అమల్లోకి వచ్చిన నేపథ్యంలో, పంపిణీ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

### డీలర్లతో ముందస్తు సమావేశాలు

పంపిణీ ప్రక్రియ ప్రారంభానికి ముందుగానే పౌర సరఫరాల శాఖ అధికారులు తమ పరిధిలోని రేషన్ దుకాణాల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి, నూతన విధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సంయుక్త కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన బియ్యం ప్రత్యేక కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### తక్కువ తూకం వేస్తే 6-ఏ కేసులు

ప్రతి ఉప తహసీల్దార్ తమ మండల పరిధిలోని అన్ని రేషన్ దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. రేషన్ బియ్యం పంపిణీలో తక్కువ తూకం వేయడం, నిర్ణీత ధర కంటే అదనంగా నగదు వసూలు చేయడం లేదా ఇతర అక్రమాలకు పాల్పడే రేషన్ దుకాణాల నిర్వాహకులపై నిబంధనల ప్రకారం 6-ఏ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

### అక్రమ రవాణా, నిల్వలపై ప్రత్యేక నిఘా

జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం అక్రమ రవాణా, అక్రమ నిల్వలు, పక్కదారి పట్టించడం, అక్రమ విక్రయాలను అరికట్టేందుకు పౌర సరఫరాలు, విజిలెన్స్, అమలు విభాగం, పోలీసు, రెవెన్యూ శాఖల సమన్వయంతో కఠిన చర్యలు చేపడుతున్నట్లు సమావేశంలో వెల్లడించారు. నమోదైన కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించడంతో పాటు నేర నిర్ధారణ శాతాన్ని పెంచేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులతో నెలవారీ సంయుక్త సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు.

### అక్రమాలకు పాల్పడితే రౌడీషీట్లు

ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం అక్రమ రవాణా, నిల్వ, పక్కదారి పట్టించడం, అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న వారిపై సమన్వయంతో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. అక్రమ రవాణా లేదా అక్రమ నిల్వలకు పాల్పడే వారిని సంఘటిత నేరస్తులుగా పరిగణించి రౌడీషీట్లు తెరవడం వంటి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు--2018, అత్యవసర వస్తువుల చట్టం--1955 నిబంధనల ప్రకారం 6-ఏ కేసులతో పాటు నేర కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. నమోదైన కేసుల విచారణను వేగవంతం చేసి నిందితులపై అభియోగపత్రాలు దాఖలు చేయాలని పోలీసు అధికారులను కోరారు.

### ప్రతి మార్గంలో ప్రత్యేక కార్యాచరణ బృందాలు

గుర్తించిన సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘాను మరింత పెంచేందుకు ప్రతి మార్గానికి పౌర సరఫరాల శాఖ ఉప తహసీల్దార్, గ్రామ రెవెన్యూ సహాయకుడు, పోలీసు కానిస్టేబుల్‌తో కూడిన కార్యాచరణ బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం అక్రమ రవాణా, పక్కదారి పట్టించడం, అక్రమ విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని సంయుక్త కలెక్టర్ విష్ణు చరణ్ ఆదేశించారు. ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా నిరంతర నిఘా, తనిఖీలు కొనసాగించాలని స్పష్టం చేశారు.

# పక్కా ప్రణాళికతో అనకాపల్లి జిల్లాకు ఉజ్వల భవిష్యత్తు

అనకాపల్లి, అనుదిన వార్త సెప్టెంబర్ 15: పక్కా ప్రణాళిక, సరైన వ్యూహంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తే అనకాపల్లి జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపించవచ్చని పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఆయన అధ్యక్షతన జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (ఐ×గాూూ) త్రైమాసిక సమావేశంలో మౌలిక వసతులు, రైల్వే, జాతీయ రహదారులు, టెలికమ్యూనికేషన్స్, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మంజూరైన 6 రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, 6 రైల్వే అండర్ బ్రిడ్జిల పనులతో పాటు రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, లిఫ్టులు, ఎలివేటర్ల పనుల పురోగతిని సమీక్షించారు. దాదాపు 90 శాతం పనులకు మంజూర్లు, టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో తాగునీరు, విద్యుత్, టెలిఫోన్ కేబుళ్లు, వాటర్ వర్క్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. లక్ష్మీదేవిపేట ప్రాజెక్టుకు సంబంధించి రైల్వే శాఖ పనులు పూర్తి చేసిందని, సుమారు రూ.97--98 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులకు టెండర్ నోటిఫికేషన్ విడుదలైనట్లు సీఎం రమేష్ తెలిపారు. ఏజెన్సీ ఎంపికను పూర్తి చేసి దసరా లేదా దీపావళి నాటికి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్‌డీఓ, తహసీల్దార్లను ఆదేశించారు.

### అనకాపల్లి--రాజమండ్రి 6 లైన్ల రహదారి

అనకాపల్లి నుంచి రాజమండ్రి వరకు 6 లైన్ల రహదారి నిర్మాణానికి డీపీఆర్ పూర్తయిందని, కేబినెట్ ఆమోదం అనంతరం త్వరలో టెండర్లు పిలిచే అవకాశం ఉందని సీఎం రమేష్ తెలిపారు. అనకాపల్లి--విశాఖ మార్గంలో పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని సర్వీస్ రోడ్లు, కీలక జంక్షన్ల వద్ద ఫ్లైఓవర్ల నిర్మాణానికి ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. పరిశ్రమల అభివృద్ధికి అనుగుణంగా జిల్లాలో టెలికాం నెట్‌వర్క్‌ను విస్తరించనున్నట్లు తెలిపారు. బీఎస్ఎన్ఎల్, ఎయిర్‌టెల్, జియో సంస్థలతో సమన్వయంతో 70--80 కొత్త టెలికం టవర్లను ఏర్పాటు చేసి ఆరు నెలల్లో జిల్లావ్యాప్తంగా మెరుగైన నెట్‌వర్క్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

### మహిళల ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యం



కేంద్ర పథకాల ద్వారా గత ఏడాది స్వయం సహాయక సంఘాలకు రూ.5.57 కోట్ల సీఐఎఫ్ రివాల్వింగ్ ఫండ్ అందించినట్లు అధికారులు తెలిపారు. 'లఖ్‌పతీ దీదీ' కార్యక్రమం కింద గత ఏడాది సుమారు 68,600 మంది మహిళలను లఖ్‌పతీ దీదీలుగా తీర్చిదిద్దినట్లు వెల్లడించారు. ఈ ఏడాది మరో 74,036 మంది మహిళలను లఖ్‌పతీ దీదీలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు.

### జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి

ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలోని పలు గ్రామాల్లో తాగునీరు, సాగునీటి కొరత ఏర్పడిందని సీఎం రమేష్ తెలిపారు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అనకాపల్లి జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించాలని ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లు తమ నియోజకవర్గాల ప్రజా సమస్యలను సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. అనకాపల్లి జిల్లాలో వందే భారత్ రైలుకు హాల్ట్, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు, బొజ్జన్నకొండ అభివృద్ధి తదితర అంశాలను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రస్తావించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, అల్లూరి జిల్లా ఐటీడీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదిత్య వర్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో నిర్ణయించిన అభివృద్ధి లక్ష్యాలను తదుపరి దిశా సమావేశం నాటికి పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కావాలంటే ఇదే విషయాన్ని మరింత షార్ట్‌గా 8--10 లైన్ల వార్తగా లేదా పత్రికలో ప్రచురణకు అనువైన హెడ్‌లైన్ ం 2 సబ్‌హెడ్డింగ్స్‌తో కూడా తయారు చేయగలను.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT.15-603/1, RAJU ROAD, KAMAL NAGAR, ANANTHAPURAMU, ANDHRA PRADESH - 515001.PRINTED AT VSAR PUBLICATIONS 91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL.. RNI NO : APTEL/26/A7631. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

# మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు

## హౌసింగ్ జిల్లా కార్యాలయంలో ఘనంగా ఇంజనీర్స్ డే నిర్వహణ



పలనాడు జిల్లా/మహి న్యూస్ । సెప్టెంబరు 15: మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డే వేడుకలను హౌసింగ్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ పీడీ ప్రసాద్ మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశ అభివృద్ధికి అందించిన సేవలను కొనియాడారు. భారతదేశానికి చెందిన ప్రముఖ ఇంజనీర్, పండితుడు, రాజనీతిజ్ఞుడైన మోక్షగుండం విశ్వేశ్వరయ్య 1861 సెప్టెంబరు 15న జన్మించారని తెలిపారు. మైసూరు సంస్థానానికి 1912 నుంచి 1918 వరకు దివానుగా సేవలందించారని పేర్కొన్నారు. దేశానికి చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 1955లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న అందుకున్నారని వివరించారు. మైసూరులోని కృష్ణరాజ సాగర్ ఆనకట్టకు ప్రధాన ఇంజనీర్‌గా పనిచేసిన విశ్వేశ్వరయ్య, హైదరాబాద్ నగరాన్ని మూసీ నది వరదల నుంచి రక్షించేందుకు పలు ప్రణాళికలు రూపొందించారని ప్రసాద్ తెలిపారు. ఇంజనీరింగ్ రంగంలో ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. విశ్వేశ్వరయ్య జన్మదినమైన సెప్టెంబరు 15ను దేశవ్యాప్తంగా ఇంజనీర్స్ డేగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ జిల్లా కార్యాలయ సిబ్బంది, ఈఈ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి రాజీవ్ స్వగృహ భవనాల వేలానికి కార్యాచరణ ప్రణాళిక

## వినియోగంలో లేని భూమిని ప్రభుత్వానికి అప్పగించేందుకు చర్యలు చేపట్టాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల



పల్నాడు జిల్లా మహి న్యూస్ । సెప్టెంబరు 15: అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ భవనాల వేలం నిర్వహణకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల అధికారులను ఆదేశించారు. అలాగే ప్రస్తుతం వినియోగంలో లేని భూమిని గుర్తించి, తిరిగి ప్రభుత్వానికి అప్పగించేందుకు అవసరమైన చర్యలను వెంటనే ప్రారంభించాలని సూచించారు. మంగళవారం ఉదయం స్థానిక లింగంగుంట్లలోని రాజీవ్ స్వగృహ భవనాలను జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల పరిశీలించారు. ఈ సందర్భంగా అసంపూర్తిగా ఉన్న భవనాలు, నిర్మాణాల ప్రస్తుత పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేలం ప్రక్రియకు అవసరమైన అన్ని చర్యలను నిబంధనల ప్రకారం వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం వినియోగంలో లేని ప్రభుత్వ భూమిని గుర్తించి, దానిని తిరిగి ప్రభుత్వానికి



అప్పగించే ప్రక్రియను ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆస్తులు వృధాగా ఉండకుండా వాటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాజీవ్ స్వగృహ నిర్మాణాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. చేపట్టాల్సిన ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల అధికారులను ఆదేశించారు.

# పల్నాడులో అగ్నిమాపక సేవల రాష్ట్ర శిక్షణా కేంద్రం

## 25 ఎకరాల భూమి కేటాయించాలని కలెక్టర్‌కు వినతి



పల్నాడు జిల్లా మహి న్యూస్ । సెప్టెంబరు 15: పల్నాడు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల రాష్ట్ర శిక్షణా కేంద్రం నిర్మాణం కోసం 25 ఎకరాల భూమిని కేటాయించాలని కోరుతూ అగ్నిమాపక శాఖ అదనపు సంచాలకులు ఆర్. జ్ఞానసుందరం, జోన్--3 గుంటూరు ప్రాంతీయ అగ్నిమాపక అధికారి జీలానీ, పల్నాడు జిల్లా అగ్నిమాపక అధికారి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర శిక్షణా కేంద్రం నిర్మాణానికి అవసరమైన 25 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను వారు అభ్యర్థించారు. శిక్షణా కేంద్రం ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపుపై కలెక్టర్‌తో చర్చించారు.

# 18న డి.ఆర్.సి సమావేశం

గుంటూరు, మహి న్యూస్ సెప్టెంబర్ 15 : జిల్లా సమీక్షా కమిటీ (డి.ఆర్.సి) సమావేశం ఈ నెల 18వ తేదీన జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన 18వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గల ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో జరుగుతుందని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో తీసుకోవలసిన చర్యలు, తాగు నీరు, జలవనరులు, విద్యుత్, పౌర సరఫరాలు, కొత్త పింఛన్ల తదితర అంశాలపై చర్చ జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆదేశించారు.

# కలెక్టరేట్ క్యాంటీన్‌ను పరిశీలించిన కలెక్టర్ కృతిక శుక్ల

## క్యాంటీన్ నిర్వహణ, సౌకర్యాలపై అధికారులతో ఆరా



పల్నాడు జిల్లా మహి న్యూస్ । సెప్టెంబరు 15: పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లోని వంటగది, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, సిబ్బంది నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. క్యాంటీన్‌కు వచ్చే అధికారులు, సిబ్బందికి పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

# 17న జిల్లా బాలల సంక్షేమ, రక్షణ కమిటీ సమావేశం

గుంటూరు, మహి న్యూస్ సెప్టెంబర్ 15 : జిల్లా బాలల సంక్షేమ, రక్షణ కమిటీ సమావేశం 17వ తేదీన జరుగుతుందని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వి.జి.ప్రసూన తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 17వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో మిషన్ వాత్సల్య పథకం అమలుతో పాటు ఇతర అంశాలను సమీక్షించడం జరుగుతుందని అన్నారు. కమిటీ సభ్యులు అందరూ హాజరు కావాలని కోరారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



గుంటూరు, మహి న్యూస్ సెప్టెంబర్ 15 : రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ మంగళవారం పరిశీలించారు. తుళ్లూరు మండలం అబ్బరాజుపాలెంలో ఈ నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదిత పర్యటన ఉన్నందున ముందస్తు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.డి.ఏ అదనపు కమీషనర్ ఎ.భార్గవ్ తేజ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, అదనపు ఎస్పీ ఎ.టి.వి రవి కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, ఎం.టి.ఎం.సి కమిషనర్ అలీం భాషా, రహదారులు భవనాలు శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ సి.విశ్వనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

## అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

## అక్టోబరు 9న తుది ఓటర్ల జాబితా ప్రచురణ: కలెక్టర్ కృతిక శుక్ల






పల్నాడు జిల్లా మహి న్యూస్ । సెప్టెంబరు 15,: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కృతిక శుక్ల తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు, మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, బదిలీ అయిన వారు, ఇతర కారణాలతో అనర్హులైన వారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

### ఫారం-6 కింద 10,944 దరఖాస్తులు

ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి కొత్తగా ఓటు నమోదు కోసం ఫారం-6 కింద మొత్తం 10,944 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. వీటిలో ఇప్పటికే 4,044 దరఖాస్తులను పరిష్కరించినట్లు వెల్లడించారు. మిగిలిన దరఖాస్తులను కూడా ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మరణించిన, బదిలీ అయిన, శాశ్వతంగా వలస వెళ్లిన లేదా ఇతర కారణాలతో అనర్హులైన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించేందుకు ఫారం-7 కింద 1,641 దరఖాస్తులు అందాయని తెలిపారు. ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు నిబంధనల ప్రకారం పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించిన తర్వాతే తగిన నిర్ణయం తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఓటర్ల నివాస మార్పులు, ఓటరు గుర్తింపు కార్డు పునఃముద్రణ, ఓటర్ల జాబితాలో వివరాల సవరణలు, ఇతర మార్పుల కోసం ఫారం-8 కింద 4,880 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు.

### పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణకు ముందు అందిన దరఖాస్తులతో కలిపి ప్రస్తుతం ఫారం-6కు సంబంధించి 6,710, ఫారం-7కు సంబంధించి 150, ఫారం-8కు సంబంధించి 2,695 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందని తెలిపారు. వీటిని నిర్ణీత నిబంధనల ప్రకారం పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ఓటర్ల వివరాలు సక్రమంగా ఉండేలా, ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటు లేకుండా, ఓటర్ల జాబితా నాణ్యతను మెరుగుపరిచే దిశగా దరఖాస్తులను పరిశీలిస్తున్నామని తెలిపారు.

### 2.51 లక్షల మందికి నోటీసులు

ఎన్యుమరేషన్ పత్రాల్లో లోపాలు ఉన్నట్లు గుర్తించిన 2,51,888 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. నోటీసులు అందుకున్న వారిలో ఇప్పటికే 2,24,135 మంది ఓటర్ల విచారణ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. సంబంధిత ఓటర్లు సమర్పించిన పత్రాలు, వివరాలను అధికారులు పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అవసరమైన సరైన పత్రాలు సమర్పించకపోవడం, నిబంధనలకు అనుగుణంగా అర్హతను నిరూపించుకోలేకపోవడం వంటి కారణాలతో 3,708 మందిని అనర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. అయితే ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి కేసును నిబంధనల మేరకు పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటున్నామని, అర్హులైన ఓటర్ల హక్కులను పరిరక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.

### అక్టోబరు 5 వరకు అభ్యంతరాల స్వీకరణ

ముసాయిదా ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించే ప్రక్రియ అక్టోబరు 5, 2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిశీలన, ఎన్యుమరేషన్ పత్రాల పరిశీలన, అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం తదితర ప్రక్రియలను పూర్తి చేసిన అనంతరం అక్టోబరు 9, 2026న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు తన పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. జాబితాలో ఏవైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే ఎన్నికల సంఘం నిర్దేశించిన విధానంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, ఓటర్ల జాబితాను పారదర్శకంగా, తప్పులులేకుండా రూపొందించడం ఎన్నికల యంత్రాంగం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల స్పష్టం చేశారు.

# క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## ప్రతి సమస్యకు కాలపరిమితి నిర్దేశించుకుని పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సి యం.సాయి కాంత్ వర్మ



గుంటూరు, మహి న్యూస్ సెప్టెంబర్ 15: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంతో పాటు ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందేలా ప్రతి శాఖ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి. యం.సాయి కాంత్ వర్మ స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో ఇటీవల నిర్వహించిన కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో చర్చించిన అంశాలు, ప్రభుత్వం నిర్దేశించిన ప్రాధాన్యతలు, జిల్లాలో వాటి అమలుపై జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ లోని విసి హాల్లో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖకు చెందిన అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సామాజికంగా ఎక్కువ ప్రభావం చూపే సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సమస్యకు స్పష్టమైన కాలపరిమితిని నిర్దేశించుకుని, నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలు, ప్రత్యేక శ్రద్ధ అవసరమైన అంశాలపై సంబంధిత అధికారులు వ్యక్తిగతంగా దృష్టి సారించి పనిచేయాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించడం, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలను నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమన్నారు. అలాగే జిల్లాలోని ప్రతి శాఖకు సంబంధించిన ప్రధాన పనితీరు సూచికల పురోగతి వివరాలను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు ఎప్పటికప్పుడు పంపించాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోనే అత్యధిక సంఖ్యలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు జిల్లాలో ఉన్నాయని కలెక్టర్ పేర్కొంటూ, అయితే వాటిలో క్రియాశీలంగా లేని యూనిట్లను గుర్తించి, వాటి పరిస్థితిని పరిశీలించి తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు, ఆర్థిక కార్యకలాపాలు మరింత పెరిగేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లా అంతటా సంవత్సరం పొడవునా గ్రీన్ కవర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పచ్చదనం పెంపొందించేందుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి, మొక్కల పెంపకం, సంరక్షణ, పచ్చదనం అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేయాలని సూచించారు.

### ఈ-ఆఫీస్ ద్వారా ఫైళ్ల నిర్వహణ

పరిపాలనా ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఫైళ్లు ఈ-ఆఫీస్ ద్వారానే రావాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఫైళ్ల కదలికలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నిర్ణీత సమయంలోగా ఫైళ్లను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### పాఠశాలలు స్టార్ రేటింగ్స్‌లో ముందంజలో ఉండాలి

జిల్లాలోని అన్ని పాఠశాలలు స్టార్ రేటింగ్స్‌లో ముందంజలో ఉండేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షిస్తూ మెరుగైన రేటింగ్ సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### టీనేజ్ ప్రెగ్నెన్సీ నివారణకు పటిష్ట చర్యలు

టీనేజ్ ప్రెగ్నెన్సీని నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. బాలికల ఆరోగ్యం, విద్య, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న బాలికలను ముందుగానే గుర్తించి, వారికి అవసరమైన కౌన్సెలింగ్, ఆరోగ్య సేవలు, రక్షణ, సహాయాన్ని అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశంపై సంబంధిత శాఖలు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, జిల్లాలో టీనేజ్ ప్రెగ్నెన్సీ కేసులు తగ్గేలా సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు.

### అన్ని హాస్టళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

జిల్లాలోని అన్ని హాస్టళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి విద్యార్థుల భద్రతను పటిష్టం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హాస్టళ్లలో మౌలిక వసతులు, పరిశుభ్రత, భోజనం, భద్రత తదితర అంశాలను అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు. ఈ సమావేశం లో గుంటూరు నగర పాలక సంస్థ కమీషనర్ మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ, డి ఆర్ ఓ ఖాజావలి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లాలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పర్యటన

## సెప్టెంబరు 17, 18 తేదీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు.. సమీక్షా సమావేశాల్లో పాల్గొననున్న మంత్రి



గుంటూరు మహి న్యూస్ । సెప్టెంబరు 15, : కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సెప్టెంబరు 17, 18 తేదీల్లో గుంటూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, రైతులతో సమావేశం, సమీక్షా సమావేశాల్లో పాల్గొననున్నారు.

### సెప్టెంబరు 17న కార్యక్రమాలు

ఉదయం 10.00 గంటలకు పెదనందిపాడు మండలం పరిటాలవారిపాలెంలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, ప్రధాన డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. 10.30 గంటలకు ఉప్పలపాడు గ్రామంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. 11.00 గంటలకు జరుగులవారిపాలెంలో గ్రామ చెరువు, సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. 11.30 గంటలకు నాగభైరవునిపాలెం ప్రధాన రహదారి నుంచి పంచాయతీ భవనం వరకు రోడ్‌షోలో పాల్గొంటారు. అనంతరం నూతన పంచాయతీ భవనం ప్రారంభోత్సవం, బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.15 గంటలకు నాగభైరవునిపాలెంలో పొగాకు రైతులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 3.00 నుంచి 4.00 గంటల వరకు గుంటూరు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నైపుణ్యాభివృద్ధిపై సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 7.00 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా దివస్ సందర్భంగా సేవా సంకల్ప అభియాన్‌లో పాల్గొంటారు. ఈ కార్యక్రమం గుంటూరులోని కలెక్టర్ బంగ్లా రోడ్డులో ఉన్న భారతీయ విద్యా భవన్ విద్యాశ్రమంలో నిర్వహించనున్నారు.

### సెప్టెంబరు 18న కార్యక్రమాలు

ఉదయం 10.30 గంటలకు ఫిరంగిపురం మండలం, తాడికొండ నియోజకవర్గంలోని గరుడాచలపాలెంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఉదయం 11.00 గంటలకు వేములూరిపాడు గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11.00 గంటల సమయంలో మేడికొండూరు మండలం, తాడికొండ నియోజకవర్గంలోని డోగిపర్రు గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.30 నుంచి 2.30 గంటల వరకు గుంటూరు కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్‌లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. 2.30 నుంచి 3.30 గంటల వరకు అదే శంకరన్ హాల్‌లో గుంటూరు జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3.40 నుంచి 4.10 గంటల వరకు గుంటూరులోని ఐబీ అతిథి గృహంలో గుంటూరు జిల్లా ఎన్‌డీఏ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొంటారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT 1/702, BEHIND BHARAT PETROL PUMP, GUNTUR, A.P - 522001.PRINTED AT VSAR PUBLICATIONS178/1, ANJANEYA VAGU, KOTHAPETA,VIJAYAWADA (URBAN), N T R, A.P -520001. RNI NO : APTEL/26/A7632. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

RNI : APTEL/25/A0108 www.mahinewsindia.com epaper: https://epaper.mahinewsindia.com

## బంగారుపాళ్యం ఆటో స్టాండ్ వారి ఆధ్వర్యంలో
# ఘనంగా వినాయక స్వామి పండుగ



చిత్తూరు జిల్లా/ బంగారుపాలెం సెప్టెంబరు 15.: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని రాగిమాను పెంట ఆటో స్టాండు సమీపంలో ఆటో యజమానులు ఘనంగా వినాయక స్వామి పండుగను నిర్వహించారు. స్వామివారికి ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఆటో స్టాండ్ లో వినాయక స్వామిని పెట్టి పూజించడం తమకెంతో ఆనందంగా ఉందని ఆటో యూనియన్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు ఖాదర్ బాషా సుధాకర్ నాయుడు ఆటో యూనియన్ కమిటీ సభ్యులు నందగోపాల్ గాంధీ చంద్ర ఎల్ ఎస్ వెంకటేశులు బిఎల్ వెంకటేశులు రమేష్ విగ్రహం దాత చంద్రశేఖర్ ( చందు)ఆటో యజమాని వారి సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యఅతిధిగా కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పి బి ప్రసన్న కుమార్ పాల్గొని వినాయక స్వామికి ఘనంగా పూజలు నిర్వహించి కార్యక్రమంలో పాల్గొన్నారు .

# విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవానికి ఆహ్వానం
## ప్రభుత్వ అధికారులను కలిసి ఆహ్వాన పత్రికలు అందించిన విశ్వబ్రాహ్మణ సంఘీయులు



సత్తెనపల్లి మహి న్యూస్ । సెప్టెంబర్ 15: సత్తెనపల్లి పట్టణంలో ఈ నెల 17న నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవానికి ప్రభుత్వ అధికారులను విశ్వబ్రాహ్మణ సంఘీయులు కలిసి ఆహ్వానించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి అధికారులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా డీఏవో చంద్రరెడ్డి, తహసీల్దార్, ఆర్ఐ బోస్‌బాబు, కేఎస్ చక్రవర్తి, మున్సిపల్ మేనేజర్ అప్పారావు, పురపాలక సంఘ డీఈ మధుసూదన్‌రావు, డీఎస్పీ ఎంవీకే చైతన్య, సీఐ శివనాగమల్లేశ్వరరావులను కలిసి యజ్ఞ మహోత్సవానికి హాజరుకావాలని ఆహ్వానించారు. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో నిర్వహించనున్న ఈ మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు విశ్వబ్రాహ్మణ సంఘీయులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు వానపాముల నాగరత్నాచారి, కార్యవర్గ సభ్యులు అత్తులూరి కోటేశ్వరరావు, మహంకాళి శ్రీనివాసాచారి, కొణికి బ్రహ్మం, మహంకాళి మల్లేశ్వరాచారి, కొమ్మూరి గోవర్ధనచారి, అద్దంకి శ్రీనివాసాచారి, తిప్పర్తి శంకర్‌బాబు, దాసు భాస్కరాచారి, కోటగిరి గోపి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి హామీల అమలుకు ప్రతిపాదనలు త్వరితగతిన సిద్ధం చేయాలి
## పనుల ప్రారంభం వరకు ప్రతి దశను పర్యవేక్షించాలి



పల్నాడు జిల్లా, నరసరావుపేట మహి న్యూస్ సెప్టెంబర్ 15: ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల అమలుకు సంబంధించిన ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హామీల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి హామీల అమలుపై ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. హామీలకు సంబంధించిన ప్రతిపాదనలను త్వరగా సిద్ధం చేసి పంపడంతో పాటు, వాటి ఆమోదం నుంచి పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభమయ్యే వరకు ప్రతి దశను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి హామీలను నిర్ణీత సమయంలో అమలు చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచుకుని, ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల పాల్గొన్నారు. జిల్లాలో ముఖ్యమంత్రి హామీల అమలుకు సంబంధించిన అంశాలపై అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



## కనకాలపేటలో ఘనంగా 18వ గణపతి నవరాత్రి మహోత్సవాలు
### భక్తిశ్రద్ధలతో కలశ స్థాపన.. ప్రత్యేక పూజలు, అభిషేకాలు.



యానాం, మహి న్యూస్, సెప్టెంబర్ 15: కేంద్రపాలిత ప్రాంతమైన యానాం శివారు కనకాలపేట గ్రామంలోని రామాలయం సెంటర్‌లో కొలువై ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి 18వ గణపతి నవరాత్రి మహోత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక చవితిని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించి, స్వామివారి సన్నిధిలో ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉత్సవాల్లో భాగంగా కనకాల హరిబాబు--జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో కలశ స్థాపన కార్యక్రమాన్ని వేద మంత్రోచ్ఛారణల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం



కల్పించారు. వినాయకుని దర్శించుకునేందుకు కనకాలపేటతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వినాయక చవితి సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా కొనసాగాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు స్వామివారిని ప్రార్థించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, ప్రసాద వితరణ చేశారు. 18వ గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోన కొండబాబు, కనకాల సత్తిబాబు, కోన సుబ్బారావు, కోన వెంకటరావు, గొర్రెల రాజేష్, కోన విష్ణు, కోన నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# ఇంజరంలో ఘనంగా ఋషిపంచమి వేద సభ

## వేద ఘోషతో మార్మోగిన విజయ గోపాలస్వామి ఆలయ ప్రాంగణం. వేద పండితులకు ఘన సత్కారం.



తాళ్లరేవు, మహి న్యూస్, సెప్టెంబర్ 15: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం ఇంజరం గ్రామంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత విజయ గోపాలస్వామి వారి ఆలయ ప్రాంగణం ఋషిపంచమి సందర్భంగా వేద ఘోషతో మార్మోగింది. స్వర్గీయ తాతపూడి రామకృష్ణావధానులు స్థాపించిన అర్ష సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఋషిపంచమి వేద సభను ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేద పండితుల చతుర్వేద పారాయణంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అర్ష సేవాసమితి అధ్యక్షులు తాతపూడి పట్టాభిరామకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన వేద సభలో పలువురు ప్రముఖ వేద పండితులు,



ఆధ్యాత్మికవేత్తలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఘనాపాటి యవాని రామచంద్ర స్వామియాధులు, వేదుల శ్రీనివాస అవధానులు, ఉప్పులూరి సత్యనారాయణ అవధానులు హాజరై వేద సంప్రదాయ విశిష్టతను వివరించారు.

### వేద ఘోషతో మార్మోగిన ఆలయ ప్రాంగణం.

ఋషిపంచమి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేద పండితులు ఉదయం నుంచి సాయంత్రం వరకు చతుర్వేద పారాయణం నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. వేద పఠనం సందర్భంగా వేదాల ప్రాముఖ్యత, భారతీయ సనాతన ధర్మంలో వేదాలకు ఉన్న విశిష్ట స్థానం, వేద సంప్రదాయ పరిరక్షణ అవసరాన్ని పండితులు వివరించారు. ప్రస్తుత తరానికి వేద సంప్రదాయాన్ని పరిచయం చేయడంతో పాటు, భవిష్యత్ తరాలకు వేద విద్యను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్తలు పేర్కొన్నారు. వేద పఠనం, వేద పారాయణం కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు మూలాధారమని వివరించారు. వేద పండితుల నిరంతర కృషి వల్లే ప్రాచీన వేద సంపద తరతరాలకు అందుతున్నదని కొనియాడారు.

### 70 ఏళ్ల అర్చక సేవలకు ఘన సత్కారం.

వేద సభలో భాగంగా విశిష్ట సేవలు అందించిన అర్చక దంపతులను అర్ష సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తాళ్లరేవు మండలం పిల్లంక గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత కేశవస్వామి ఆలయంలో సుమారు 70 సంవత్సరాల పాటు అర్చక



విధులు నిర్వహించిన శ్రీమాన్ సుదర్శన అనంత ఆచార్యులు, కృష్ణవేణి దంపతులను ఘనంగా సత్కరించారు. వయోభారం కారణంగా సుదీర్ఘ అర్చక సేవల నుంచి స్వచ్ఛందంగా తప్పుకున్న అనంత ఆచార్యుల సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. దశాబ్దాల పాటు ఆలయానికి అర్చకుడిగా సేవలందిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆలయ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కాపాడుతూ నిరంతరం సేవలందించిన వారి కృషి స్ఫూర్తిదాయకమని వక్తలు అన్నారు.

### వేద పండితులకు ఘన సత్కారం.

అర్ష సేవాసమితి అధ్యక్షులు తాతపూడి పట్టాభిరామకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు ఓలేటి రమణమూర్తి తదితరుల బృందం వేద సభకు హాజరైన వేద పండితులను ఘనంగా సత్కరించింది. వేద పారాయణంలో పాల్గొన్న పండితులకు సత్కారాలు అందజేసి, వారి సేవలను అభినందించారు. వేద పండితుల కృషిని గౌరవించడం, వేద సంప్రదాయాన్ని ప్రోత్సహించడం, వేద విద్యకు మరింత ఆదరణ కల్పించాలనే ఉద్దేశంతో అర్ష సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేద సభకు భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై వేద పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో ఆలకించారు.

### సనాతన సంప్రదాయ పరిరక్షణకు అర్ష సేవాసమితి కృషి.

స్వర్గీయ తాతపూడి రామకృష్ణావధానులు స్థాపించిన అర్ష సేవాసమితి ఆధ్వర్యంలో వేద సంప్రదాయ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. వేద పండితులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వేద పారాయణాలు నిర్వహించడం, వారి సేవలను గుర్తించి సత్కరించడం ద్వారా వేద సంస్కృతికి మరింత ప్రాచుర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఋషిపంచమి సందర్భంగా నిర్వహించిన వేద సభలో వేద మంత్రోచ్ఛారణలు, పండితుల ప్రవచనాలు, సత్కార కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమం ముగిసే వరకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేద సభను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు తోలేటి శ్రీనివాస్, కాకర్లపూడి కృష్ణంరాజు, దాట్ల శ్రీనివాస వెంకటసుబ్బరాజు, కనుమూరి సీతారామరాజు, సాగి వెంకట సత్యనారాయణ రాజు, కనుమూరి వెంకటేశ్వర్ల రాజుతో పాటు ఆలయ నిర్వాహకులు, అర్ష సేవాసమితి ప్రతినిధులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కనకాలపేటలో వరసిద్ధి వినాయకుడికి విశేష పూజలు

## రెండో రోజు భక్తిశ్రద్ధలతో లక్ష్మీ గణపతి హోమం – భక్తుల సందడి.



యానాం, మహి న్యూస్, సెప్టెంబర్ 15: కేంద్రపాలిత ప్రాంతమైన యానాం శివారు కనకాలపేట గ్రామంలోని రామాలయం సెంటర్‌లో కొలువై ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి 18వ గణపతి నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కోణంభట్ల శ్రీరామచంద్రమూర్తి సాయి సతీష్ శర్మ బ్రహ్మత్వంలో వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కనకాల హరిబాబు, జ్యోతిరత్నం దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పీటలపై కూర్చుని స్వామివారికి ప్రత్యేక



పూజలు, అర్చనలు నిర్వహించారు. గణనాథునికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణ, పుష్పార్చన తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భాగంగా లక్ష్మీ గణపతి హోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హోమ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారిని ప్రార్థించారు. వేద మంత్రాల మధ్య హోమంలో పూర్ణాహుతి సమర్పించి, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, భక్తులందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాల రెండో రోజు కావడంతో కనకాలపేటతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించడంతోపాటు భక్తుల సౌకర్యార్థం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేశారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. అదేవిధంగా సాయంత్రం ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భజన బృందం సభ్యులు భక్తిగీతాలు ఆలపించగా భక్తులు భక్తి పారవశ్యంతో పాల్గొన్నారు. గణపతి నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు,కోన కొండబాబు, కోన బాబులు, కోన విష్ణు, గొర్రెల రాజేష్, గొర్రెల వీరబాబు, జక్కపు బ్రహ్మయ్య జక్కపు శ్రీను, కోన మురళి, కోన దేవా,గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళలు, యువత, పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణపతి నవరాత్రి మహోత్సవాలు మరిన్ని



రోజులు వైభవంగా కొనసాగనున్న నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఉత్సవ కమిటీ ప్రతినిధులు కోరారు.

# గంజాయి కేసులో నలుగురికి రెండేళ్ల జైలు





యానాం, మహి న్యూస్, సెప్టెంబర్ 15: గంజాయి అక్రమ రవాణా, కలిగి ఉన్న కేసులో నలుగురు నిందితులకు రెండేళ్ల సాధారణ జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ పుదుచ్చేరి 3వ అదనపు జిల్లా కోర్టు మంగళవారం తీర్పు వెలువరించింది. యానాం పోలీస్‌స్టేషన్‌లో 2021లో నమోదైన క్రైం నంబర్ 110/2021లో ఎన్. డి. పి. ఎస్ చట్టంలోని సెక్షన్ 20(బి ), 8(సి ), ఐపీసీ సెక్షన్ 34 కింద కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి ప్రత్యేక సెషన్స్ కేసు (ఎస్ పి ఎల్ ఎస్ సి. నెంబర్ .53/2022)గా విచారణ కొనసాగింది. ఈ కేసులో యానాం ఎస్‌బీ వీధికి చెందిన గుత్తుల రాజు (19), యూకేవీ నగర్‌కు చెందిన బల్ల రాంజీ (20), విశాఖపట్నం జిల్లా లంబసింగి ప్రాంతానికి చెందిన చింతల సత్యనారాయణ (30), లంబసింగికి చెందిన ఉసకడి సూకరాజు (26) నిందితులుగా ఉన్నారు. యానాం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి. అరవింద్‌సెల్వన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులపై తగిన ఆధారాలను సేకరించిన అనంతరం ఇన్‌స్పెక్టర్ జి. శివ గణేష్ న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారు. అనంతరం కేసు సెషన్స్ కోర్టుకు కమిట్ అయింది. విచారణ పూర్తయిన అనంతరం పుదుచ్చేరి 3 వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి మంగళవారం తీర్పు వెలువరించారు. నలుగురు నిందితులనూ ఎన్ డి పి ఎస్,చట్టంలోని సెక్షన్ 20(బి ) రెడ్ విత్ 8(సి ) కింద దోషులుగా నిర్ధారిస్తూ ఒక్కొక్కరికి రెండేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించారు.





# సీఎం విజయ్‌పై అనుచిత కామెంట్స్.. ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేలపై కేసు



చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, న్యాయశాఖ మంత్రి సీటీఆర్ నిర్మల్ కుమార్‌పై అవమానకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో డీఎంకే ఎంపీ ఎ.రాజా, ఇద్దరు ఎమ్మెల్యేలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. సెప్టెంబర్ 12న రాష్ట్రవ్యాప్తంగా జరిగిన డీఎంకే నిరసనల్లో చేసిన ప్రసంగాలకు సంబంధించి చెన్నై, కళ్లకురిచ్చి పోలీసులు ఈ కేసులు నమోదు చేశారు. ఎ.రాజా, హార్బర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పీకే శేఖర్‌బాబు, రిషివందియం ఎమ్మెల్యే వసంతం కే కార్తికేయన్‌పై వేర్వేరు కేసులు నమోదయ్యాయి. అసెంబ్లీలో విజయ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ డీఎంకే ఈ ఆందోళనలు చేపట్టింది. పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ను అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం కింద అరెస్టు చేసిన అంశంపై విజయ్ అసెంబ్లీలో వ్యాఖ్యలు చేశారు. ఎ.రాజాపై పోలీసులు 6 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అసభ్య పదజాలం ఉపయోగించడం, పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేయడం, ప్రజా శాంతికి విఘాతం కలిగించేలా వ్యవహరించడం వంటి ఆరోపణలు ఇందులో ఉన్నాయి. మతం, జాతి లేదా భాష ఆధారంగా వర్గాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రయత్నానికి సంబంధించిన ఆరోపణలు కూడా ఉన్నాయి. నిరసన సందర్భంగా న్యాయశాఖ మంత్రి నిర్మల్ కుమార్ తండ్రి గురించి రాజా ప్రశ్నలు లేవనెత్తినట్లు పోలీసులు పేర్కొన్నారు. అనంతరం డీఎంకే ఉప ప్రధాన కార్యదర్శి, ఎంపీ కనిమొళి కరుణానిధి పరోక్షంగా చేసిన మందలింపు నేపథ్యంలో ఆయన ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారు. ఇదే నిరసనలో ముఖ్యమంత్రి విజయ్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి పీకే శేఖర్‌బాబుపై నార్త్ బీచ్ పోలీసులు కేసు నమోదు చేశారు. కళ్లకురిచ్చిలో జరిగిన నిరసనలో ముఖ్యమంత్రిపై అవమానకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణతో వసంతం కే. కార్తికేయన్‌పై 4 సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఈ కేసులతో తమిళనాడులో అధికార డీఎంకే, ముఖ్యమంత్రి విజయ్ మధ్య రాజకీయ వివాదం మరింత ముదిరే అవకాశం ఉంది.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED 9147/1, SRI LAKSHMI NARASIMHA YOGIMAILAVARAM ARCH ROAD, YOGIMAILAVARAM,TIRUPATHI,AP - 517503.A.P .VSAR PUBLICATIONSDOOR NO. 403, PANTA STREET, TIRUPATHI - 517501.RNI NO : APTEL/26/A5325. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

# ముఖ్యమంత్రి హామీల అమలుపై సమీక్ష




కర్నూలు, సెప్టెంబర్ 15: (మహి న్యూస్): ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల అమలు, పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయవాడ నుంచి



జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పాల్గొన్నారు. జిల్లాలో ముఖ్యమంత్రి హామీలకు సంబంధించిన అంశాలు, వాటి అమలు పరిస్థితి, పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించినట్లు తెలిపారు.

# పరిపాలన వినాయకునికి ప్రత్యేక పూజలు



కర్నూలు, సెప్టెంబర్ 15: (మహి న్యూస్): కలెక్టరేట్‌లో ప్రతిష్టించిన పరిపాలన వినాయకునికి



జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి సి. వెంకట నారాయణమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# కర్నూలులో సెప్టెంబర్ 16న మెగా ఉద్యోగ మేళా

## 22 కంపెనీల్లో ఉద్యోగావకాశాలు.. 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు అర్హత

కర్నూలు, సెప్టెంబర్ 15: (మహి న్యూస్): నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 16న కర్నూలులో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో ఈ ఉద్యోగ మేళా జరగనుంది. సుంకేసుల రోడ్డులోని సిరి నోబుల్ హాస్పిటల్ సమీపంలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. మొత్తం 22 కంపెనీలు ఇందులో పాల్గొని వివిధ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ అర్హత కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు హాజరు కావచ్చు. ఎంపికైన వారికి నెలకు రూ.12 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనం లభించే అవకాశం ఉంది. కర్నూలు జిల్లా, శ్రీసిటీ, హైదరాబాద్, చెన్నై ప్రాంతాల్లో ఉద్యోగావకాశాలు ఉంటాయని అధికారులు తెలిపారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఞఅజూబఅఋఎ.ఖజూ.స్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చు. అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాలతో ఉద్యోగ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి దీప్తి తెలిపారు. మరిన్ని వివరాలకు: 8309283980,8374231357

# గణనాథుని సేవలో జిల్లా ఎస్పీ దంపతులు

## వినాయకునికి ప్రత్యేక పూజలు.. పోలీసు సిబ్బంది, భక్తులకు ప్రసాద వితరణ



కర్నూలు, సెప్టెంబర్ 15: (మహి న్యూస్): వినాయక చవితి పండుగను పురస్కరించుకుని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని కొత్తపేట పోలీస్ క్వార్టర్స్‌లో ప్రతిష్ఠించిన గణనాథునికి జిల్లా ఎస్పీ విక్రాంత్



పాటిల్ ఐపీఎస్, కర్నూలు ఏపీఎస్పీ రెండో బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపీఎస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్పీ దంపతులు.. అనంతరం పోలీసు సిబ్బంది, భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. గణనాథుని ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబం అభివృద్ధిలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలతో పాటు రానున్న నిమజ్జన కార్యక్రమాలను శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డీఎస్పీ రాఘవేంద్ర, పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ వైద్యురాలు స్రవంతి, కర్నూలు టూ టౌన్ సీఐ శ్రీధర్, కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిద్రిస్తున్న వీఆర్వోపై కత్తులతో దాడి.. తీవ్ర గాయాలు

## ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తుల దాడి

## కుటుంబ కలహాలా.. వ్యక్తిగత కక్షలా? దర్యాప్తులో అసలు కారణం



కర్నూలు జిల్లా, సి.బెళగల్, సెప్టెంబర్ 15: (మహి న్యూస్): సి.బెళగల్ మండలం పూారం దొడ్డి గ్రామంలో వీఆర్వోపై గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసిన ఘటన కలకలం రేపింది. రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న వీఆర్వో గోపాల్‌పై దుండగులు విచక్షణారహితంగా దాడి చేసినట్లు సమాచారం. ఈ దాడిలో గోపాల్‌కు తీవ్ర గాయాలు కావడంతో భారీగా రక్తస్రావం జరిగినట్లు తెలిసింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ను కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించగా, అక్కడ చికిత్స అందిస్తున్నారు. గోపాల్ అల్వాల గ్రామానికి వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. అయితే దాడికి కుటుంబ కలహాలు కారణమా, వ్యక్తిగత కక్షలే కారణమా అనే విషయం ఇంకా స్పష్టతకు రాలేదు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించేందుకు పోలీసులు వివిధ కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.



# విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని గణనాథునికి వినతి

## ఆళ్లగడ్డలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం



నంద్యాల జిల్లా/ఆళ్లగడ్డ మహి న్యూస్ । సెప్టెంబరు 15, : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆళ్లగడ్డ పట్టణంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గణనాథుని పాదాల చెంత సమర్పించారు. విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న పాలకులకు సద్బుద్ధి ప్రసాదించాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించేలా నాయకుల మనసు మార్చాలని వినాయకుడిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల కార్యదర్శి లతీఫ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆళ్లగడ్డ ప్రాంతంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలు అలంకారప్రాయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలను విడుదల చేయకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులు అర్ధాంతరంగా నిలిచిపోతున్నాయని తెలిపారు. కళాశాల యాజమాన్యాలు ధ్రువపత్రాలు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తుండటంతో వేలాది మంది భవిష్యత్తు అంధకారంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో కనీసం తాగునీరు, మరుగుదొడ్లు, సరైన గదులు వంటి మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో బోధన సక్రమంగా సాగడం లేదని విమర్శించారు. ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి అడ్డుకట్ట వేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, దీంతో పేదలకు విద్య దూరమవుతోందని లతీఫ్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం, ప్రతి ఏటా ఉద్యోగాల నియామక ప్రణాళిక విడుదల చేయడంలో పాలకుల వైఖరి మోసపూరితంగా ఉందని ధ్వజమెత్తారు. పాలకులు ఇప్పటికైనా స్వార్థ రాజకీయాలను, నిర్లక్ష్య వైఖరిని విడనాడి విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేలా అధికార పార్టీ నాయకులకు వినాయకుడు సరైన బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నాయకులు ప్రసాద్, మున్నా, బాబు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధుల సహకారంతో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి



నంద్యాల, మహి న్యూస్, సెప్టెంబర్ 15:- ప్రజాప్రతినిధుల సూచనలు, నియోజకవర్గ స్థానిక అవసరాలు, ఆర్థిక సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకుని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (విజన్ ప్లాన్) రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ల అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సమావేశంలో సిపిఓ ప్రకాష్, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిఎల్డిఓలు, అన్ని నియోజకవర్గాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గ స్థాయిలో తలసరి ఆదాయం, జీడీపీ పెంపునకు ఉన్న అవకాశాలను గుర్తించి, వ్యవసాయం, ఉద్యానవన, పరిశ్రమలు, ఎమ్ఎస్ఎమ్ఈలు, సేవా, పర్యాటక రంగాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్అ ధికారులకు ఆదేశించారు. ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన ఆర్థిక గణాంకాలను విశ్లేషించి, అభివృద్ధికి అత్యధికంగా దోహదపడే రంగాలను గుర్తించాలన్నారు. అధిక ఆదాయం వచ్చే ఉద్యానవన పంటలు, అంతర పంటలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ఎమ్ఎస్ఎమ్ఈలు, సూక్ష్మ పరిశ్రమలను ప్రోత్సహించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. స్థానిక వనరులు, ఉత్పత్తుల ఆధారంగా కొత్త ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, సర్క్యూట్ టూరిజం, సేవా రంగం విస్తరణకు ఉన్న అవకాశాలను గుర్తించి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి విజయగాథలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. నియోజకవర్గం, మండలం, సబ్‌సెక్టార్ స్థాయిలో ఖచ్చితమైన డేటాబేస్‌ను రూపొందించి, దాని ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలను నిరంతరం సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నెల ఎకనామిక్ రిపోర్ట్, మంత్లీ బులెటిన్ రూపొందించడంతో పాటు కేపీఐల డేటా ఎంట్రీ, విశ్లేషణను క్రమం తప్పకుండా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, పి4 కార్యక్రమం పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, నియోజకవర్గానికి అవసరమైన కోర్ ఎజెండా, ప్రాధాన్యతా అంశాలపై దృష్టి సారించి, ఆమోదయోగ్యమైన ప్రతిపాదనలతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# నైపుణ్య శిక్షణ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించాలి



నంద్యాల, మహి న్యూస్, సెప్టెంబర్ 15:- జిల్లాలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి మరియు శిక్షణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో వృత్తి నైపుణ్యం, ఉపాధి శిక్షణ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్‌మెంట్ స్కిల్ ఆఫీసర్ సోమశివారెడ్డి, గవర్నమెంట్ ఐటీఐ కళాశాల కన్వీనర్ నాగ కేశాలు, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, బేతంచెర్ల ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి రంగాలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సమర్థవంతంగా సాధించేలా సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పిఎం సేతు పథకం కింద నంద్యాల జిల్లాలోని డోన్ ఐటీఐ క్లస్టర్‌కు యాంకర్ ఇండస్ట్రీ పార్టనర్‌గా వ్యవహరించేందుకు అర్హత కలిగిన పరిశ్రమలను గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రూ.500 కోట్ల టర్నోవర్‌తో పాటు కనీసం 250 మంది ఉద్యోగుల బలగం కలిగిన పరిశ్రమలను గుర్తించి, వాటిని డోన్ ఐటీఐ క్లస్టర్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. అర్హత కలిగిన పరిశ్రమల గుర్తింపు, అనుసంధానం అనంతరం పిఎం సేతు పథకం అమలుకు అవసరమైన తదుపరి చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

### నైపుణ్య శిక్షణ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించాలి

జిల్లాలోని స్కిల్ హబ్స్‌కు కేటాయించిన పిఎంకేవివై మరియు రాష్ట్ర నైపుణ్య శిక్షణ లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా సాధించేలా శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. శిక్షణకు అర్హులైన యువతను గుర్తించి, వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలకు అనుసంధానం చేసే విధంగా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. అదేవిధంగా డిడియు-జికెవై 2.0 ద్వారా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు శిక్షణ కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

### బిఓసిడబ్ల్యూ కోర్సుల లక్ష్యాలను పూర్తి చేయాలి

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ (ఛీూజ)కు కేటాయించిన బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ (బిఓసిడబ్ల్యూ) కోర్సుల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా సాధించేలా శిక్షణ కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్య సాధనలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### జాబ్ మేళాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లాలో నిర్వహిస్తున్న జాబ్ మేళాల ద్వారా నిరుద్యోగ యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. హెడ్ ఆఫీస్ ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా సాధించేలా ఉద్యోగదాతలను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేసి, అర్హత కలిగిన అభ్యర్థులకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా జాబ్ మేళాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఫార్మసీ, ఇంజినీరింగ్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులందరినీ నైపుణ్యం పోర్టల్ (ఞఅజూబఅఋఎ.ఖజూ.స్రశీజ.ఱఅ)లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల విద్యార్హతలు, నైపుణ్యాలు, ఉపాధి ఆసక్తులకు అనుగుణంగా భవిష్యత్తులో శిక్షణ, ఉద్యోగ అవకాశాలను అనుసంధానం చేసేందుకు నైపుణ్యం పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. సంబంధిత కళాశాలల యాజమాన్యాలు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# సంజామలలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ పనులు వేగవంతం చేయాలి



సంజామల, మహి న్యూస్, సెప్టెంబర్ 15: సంజామల పట్టణ ప్రజల దీర్ఘకాలిక మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో చేపట్టిన నూతన అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ పనులను రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించారు. పట్టణంలో జరుగుతున్న పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి.. సంబంధిత అధికారులను అడిగి పనుల పురోగతి వివరాలు తెలుసుకున్నారు. అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పనులు జరుగుతున్న సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి వస్తే సంజామల పట్టణంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు పట్టణంలో పారిశుధ్యం మరింత మెరుగుపడుతుందని మంత్రి తెలిపారు. ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. పట్టణాల అభివృద్ధిలో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను చేపట్టి వాటి ఫలాలు ప్రజలకు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.



# అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇంటి స్థలం, టిడ్కో ఇల్లు అందేలా చర్యలు



నంద్యాల, మహి న్యూస్, సెప్టెంబర్ 15:- నంద్యాల నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇంటి స్థలం, టిడ్కో ఇళ్ల కేటాయింపు జరిగేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నంద్యాలలోని రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌లతో కలిసి నంద్యాల నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలు, టిడ్కో ఇళ్ల కేటాయింపులపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలో టిడ్కో ఇళ్ల కేటాయింపు, రిజిస్ట్రేషన్, ఖాళీగా ఉన్న ఇళ్ల వివరాలు తదితర అంశాలపై అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని టిడ్కో ఇళ్లను గరిష్ట స్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అందుబాటులో ఉన్న ఇళ్లను ఖాళీగా ఉంచకుండా అర్హత కలిగిన లబ్ధిదారులకు పారదర్శకంగా కేటాయించాలని సూచించారు. నంద్యాల నియోజకవర్గంలో ఇంటి పట్టాల కోసం ఆన్‌లైన్‌లో దాదాపు 7,000 మంది దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హతలను నిర్ధారించాలని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరితగతిన ఇంటి పట్టాలు మంజూరు చేసే విధంగా ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత, నిబంధనల అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఇంటి స్థలాలు, టిడ్కో ఇళ్ల కేటాయింపునకు సంబంధించి అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రయోజనం అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల అర్హత నిర్ధారణ, తదుపరి కేటాయింపు ప్రక్రియను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ ఈఈ, టిడ్కో ఈఈ, నంద్యాల మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓ, నంద్యాల, నంద్యాల రూరల్, గోస్పాడు తహసీల్దార్లు, హౌసింగ్ ఏఈలు తదితర అధికారులు పాల్గొన్నారు.

